# సూర్య

నేటి దినపత్రిక

18వ వసంతంలోకి

www.suryaa.com

## అనంతపురం | శ్రీ సత్యసాయి

శుక్రవారం | 28 మార్చి 2025 | పేజీలు 12


# ఉత్కంఠ రేకెత్తిస్తున్న ఎంపీపీ ఎన్నిక




### వారం రోజులుగా మండలంలో హై టెన్షన్ వాతావరణం

### శుక్రవారంకి వాయిదా పడిన ఎంపీపీ ఎన్నిక

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:**
మండల అధ్యక్షుడు ఎంపిక మండలంలో తీవ్ర ఉత్కంఠ రేకెత్తిస్తోంది. ప్రధానంగా వైఎస్ఆ ర్సిపి పార్టీకి మెజార్టీ ఉన్న.. ఆ పార్టీలో కిడ్నాప్ల వ్యవహారం తో వారం రోజులుగా ఎవరు అధ్యక్ష పీఠం కూర్చుంటారో అన్న వాతావరణం రోజుకు టెన్షన్ పెంచుతోంది. గురువారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగి నటువంటి ఎంపీపీ ఎన్నిక శుక్రవారానికి వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి సుదర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ ఎన్నిక కొరకు ఇద్దరు అభ్యర్థులు పోటీ పడ్డారన్నారు. అందుకు ఎంపీటీసీ సభ్యులు బలపరిచే క్రమంలో ఇద్దరు అభ్యర్థులను ఒకే సభ్యురాలు బలపర చడంతో ఈ సంద ర్భంగా సభ్యురాలు

మిగతా 2లో



# మామ కల్లు మామ..

## కాసులు కురిపిస్తున్న ఎల్లమ్మ తల్లి...

### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ కల్లు వ్యాపారులు

కిక్ కోసం డైజోఫామ్‌తో పాటు మరో మూడు కెమికల్స్ కలుపుతున్న వైనం...

మామూళ్ల మత్తుతో తూగుతున్న ఎక్సైజ్ శాఖ...

ఓవైపు నవోదయమంటూ ఊదరగొడుతూనే... పరోక్షంగా కల్తీ కల్లు వ్యాపారాలను ప్రోత్సహిస్తున్న అధికారులు

అనంతపురం రాయల్ నగర్ స్టాక్ పాయింట్ నుండి రోజుకు ఎన్ని బాక్సులు వస్తాయి.. ఒక్కో బాక్స్ లో ఎన్ని బాటిల్ లు ఉంటాయి.. ఆ బాటిళ్ల ధర ఎంత.. షాపుల బాడుగ.. ఎక్సైజ్ శాఖ స్టేషన్ మామూలు ఎంత పోతున్నాయి.. ఈదుల నుంచి స్వచ్ఛమైన కల్లు ఎంత వస్తోంది. ఎంత కల్తీ అవుతోంది.. నవోదయం 2.0 పేరిట ఊదరగొడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యక్షంగానే కల్తీకల్లును ప్రోత్సహిస్తున్న వైనాన్ని అంకెలు, ఆధారాలతో సహా పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

03



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

**శింగనమల, మేజర్ న్యూస్ :**శింగనమల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.11,50,193 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేదలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయనిధి ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషకరమని ఎమ్మెల్యే తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న సీఎం చంద్రబాబుకి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నాయకా.. వికృత చేష్టలు!!

### అధికారం అండగా.. ఇష్టారాజ్యంగా దౌర్జన్యాలు

**కార్యాలయాల్లో పని జరగాలంటే ఆ నేతకు కాసులు ఇవ్వాల్సిందేనా?**

**బుక్కరాయసముద్రం, మేజర్ న్యూస్:** అధికారం మాది మేము చెప్పిందే వేదం. మేం చేస్తున్నవన్నీ చూస్తూ ఉండాలి అంతే మీడియా గిడియా జాంతానై ఎంత రాసుకున్నా మమ్మల్ని ఏం చేయలేరు. ఎంత అవినీతి చేసినా ఎంత అక్రమాలకు పాల్పడిన మా వైపు చూస్తే పాతరేస్తం అన్నట్లుగా పొగరెక్కి మాట్లాడుతున్నాడట మండలంలోని ఓ టిడిపి నాయకుడు. ప్రతి పనిలోనూ ఆయనకు కమీషన్ ఇవ్వాల్సిందేనట. సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అభంశుభం తెలియని ప్రజలను సైతం ఇబ్బందులు పెడుతూ శునకానందం పొందుతున్నాడట. అత్యంత విశ్వసనీయ వర్గాలు అందించిన ఆ వివరాలను ఒకసారి పరిశీలిస్తే... మండలంలోని ఆ పంచాయతీ పేరు చెప్తే ఎవరైనా ఇట్టే చెప్పేస్తారు. నిత్యం వార్తల్లో నిలిచి ఉండే ఆ పంచాయతీలో విధులు నిర్వహించే ఓ ఉద్యోగి ఆయన చెప్పిన మాట వినలేదని, ప్రతిరోజు ఏదో రకంగా ఉద్యోగిని ఏదో ఒక కారణం చేత ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఎమ్మెల్యే స్పందించి ఇలాంటి వారిని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు మాట్లాడుకుంటున్నారు. ఆ నాయకు డు ఎవరు ఆయన చేసిన ఘనకార్యాలు ఏంటి? చెన్నంపల్లి పంచాయతీలో ఆ టిడిపి నాయకుడు వికృతి చేష్టలు బాగోతం, కూటమి ప్రభుత్వానికి కావలసినంత చెడ్డ పేరు తెస్తున్న ఆ నాయకుడు ఎవరు అన్నది స్పష్టంగా పాఠకులందరికీ మేజర్ న్యూస్ మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తుంది.

## తప్పిపోయిన ఎంపీటీసీ భారతిని కుటుంబ సభ్యులకు అప్పగించిన రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని రామగిరి పోలీస్ స్టేషన్‌కు బుధవారం పేరూరు గ్రామానికి చెందిన హరిజన గంగరత్నమ్మ తన అక్క, పేరూరు II, ఎంపీటీసీ అయిన భారతి, గత కొన్ని రోజులుగా కనిపించట్లేదని, బంధువుల వద్ద, పరిసర గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు రామగిరి పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. ఫిర్యాదు అనంతరం ఎంపీటీసీ భారతీయ ఆచూకీ గురువారం పోలీసులు కనుగొన్నారు. ఎస్సై సుధాకర్ యాదవ్ ఎంపీటీసీ భారతీ ని మండల తహసిల్దార్ ఎదుట హాజరు పరిచారు. తహసిల్దార్ ఆమెను విచారించి ఆమె స్టేట్మెంట్ను రికార్డు చేశారు. అనంతరం భారతీని ఆమె కుటుంబ సభ్యులైన చెల్లెలు గంగ రత్న ,తల్లి తో పంపించారు. మిస్సింగ్ కేసును ఆచూకీ కనుగొన్నందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జోడులింగాల శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం..

## అభివృద్ధి పనులు పరుగులు

### సంతృప్తి వ్యక్తం చేసిన ఈవో రమేష్ బాబు



**కూడేరు మేజర్ న్యూస్ :**
మండల కేంద్రమైన కూడేరు జోడులింగాల శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం వద్ద అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సుమారు ఆరు నెలలుగా దేవాలయం వద్ద అభివృద్ధి పనులు చేపట్టాలని తలచినప్పటికీ ఇంతకాలం నత్త నడకన నడిచాయి. అయితే కూడేరు గ్రామ పెద్దల సహకారంతో నూతన రథాన్ని తయారు చేయిస్తున్నారు. ఇందులో భాగంగా దేవాలయం వద్ద శివపార్వతుల భక్తులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదన్న విషయంలో ఈవో రమేష్ బాబు పై భక్తులు గుర్రుగా ఉన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకున్న దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమేష్ బాబు శివపార్వతుల భక్తులు, గ్రామ పెద్దల ఆలోచన విధానాలను గౌరవించి దేవాలయ అభివృద్ధి కోసం పాటుపడుతున్న గ్రామ పెద్దలు, వివిధ పత్రిక విలేకరులను ఆయన అభినందించారు. దీంతో రాజకీయ పార్టీలకు అతీతంగా దేవాలయం వద్ద నూతన రథం ను వచ్చే బ్రహ్మోత్సవాల నాటికి కలర్ ఫుల్ గా చేయిస్తున్నారు. ఈ రథం తయారీలో శిల్పకళాకారులైన రాజశేఖర్ ఆచార్య, శరణ ఆచార్య, తిప్పయ్య ఆచార్య, భాష ఆచార్య మరియు మరికొందరు ఆచార్యులు నూతనరథం తయారీలో నిమగ్నమయ్యారు. ఇది ఇలా ఉండగా బళ్లారి జిల్లాకు చెందిన బసవన గౌడ అనే వృద్ధ శివ భక్తుడు ఉత్తరం దక్షణం రాజగోపురాలు ఒక కోటి రూపాయల విరాళంతో నిర్మాణం చేపట్టారు. సొంతంగా అక్కడే ఉండి రాజగోపురాల నిర్మాణం పూర్తి చేస్తున్నారు. అదే విధంగా నింబగల్లు గ్రామానికి చెందిన కోకా వరప్రసాద్ కుటుంబ సభ్యులు నూతన రథంకు

మిగతా 4లో

## వాహన తనిఖీలు ముమ్మరంగా చేపట్టిన కూడేరు సిఐ రాజు



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల కేంద్రంలో అనంతపురం బళ్లారి జాతీయ రహదారిపై కూడేరు సిఐ రాజు గురువారం వాహన తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు, ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ జగదీష్ వారి ఆదేశాల మేరకు ఈరోజు వాహనాలు తనిఖీలు ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు.నేరాల నియంత్రణతో పాట,ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి గంజాయి, తదితరాలు ఏవి అక్రమ రవాణా జరుగకుండా చర్యలు చేపట్టామన్నారు. ముఖ్యంగా రోడ్డు భద్రతపై దృష్టి సారించాం అన్నారు.హెల్మెట్/ సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని... మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, పరిమితికి మించి ప్రయాణికులు తరలించడం చేయకూడదని సూచించారు. దీంతోపాటు రోడ్ సేఫ్టీ ఉల్లంఘనలపై ఫైన్ లు వేశారు. ఈ కార్యక్రమంలో కుడేరు సిఐ రాజుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహన యజమానులు స్టేషన్లో సంప్రదించండి





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 119/2021 కేసులో అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడిన టాటా ఇండికా ఫోర్ వీలర్ నంబర్ కెఎ04ఎసి1539 యొక్క యజమాని అయిన పి నారాయణస్వామి బాశేటిహళ్లి గ్రామం దొడ్బళ్లాపూర్ తాలూకా కర్ణాటక రాష్ట్రం అలాగే క్రైమ్ నెంబర్ 57 / 20 21 కేసులో అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడిన సూపర్ క్యారీ ఫోర్ వీలర్ నెంబర్ కెఎ16డి7175 యొక్క యజమాని అయిన సిటి. రవికుమార్ దేవసముద్ర గ్రామం మాల్కమ్మూరు తాలూకా కర్ణాటక రాష్ట్రం వీరు ఇరువురు అడ్రస్ లో లేనందున వీరు బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో 20 రోజుల లోపల సంప్రదించవలసిందిగా తెలపడం అయినది. లేనిచో పైన తెలిపిన వాహనాలను బహిరంగ వేలం వేయబడునని ఎస్ఐ శివ తెలిపారు.

## ప్రజాసమస్యలపై నిర్లక్ష్యం చేయొద్దు

### ఆకస్మిక తనిఖీలు చేసిన జేసీ శివ నారాయణ శర్మ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** తహశిల్దార్ కార్యాలయానికి సమస్యలతో వచ్చే ప్రజలపట్ల అధికారులు ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ తిప్పేస్వామి కలిసి పలు రికార్డులను పరిశీలించి ప్రజాసమస్యల పట్ల అధికారుల పనితీరుపై ఆరా తీశారు. నిత్యం సమస్యలతో కార్యాలయానికి వచ్చే ప్రజా సమస్యల పరిష్కరించడంలో అధికారులు ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని ప్రజలకోసం కార్యాలయ ఆవరణలో బెంచ్ లు ఏర్పాటు చేయాలన్నారు. పలు గదులను పరిశీలించిన ఆయన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూసర్వే పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## పులసలనూతల గ్రామంలో తాగునీటి బోరు పైపులైన్ పరిశీలన



**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండలం పులసలనూతల గ్రామంలో తాగునీటి బోర్లకు అమర్చిన సెక్షన్ పైపులు, కేబుల్ వైర్లు,స్టార్టర్లు దుండగులు ధ్వంసం చేయడంతో సంబంధిత అధికారులతో వెళ్లి నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్‌కుమార్ బాబు పరిశీలించారు.అక్కడ శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం కోసం నూతన పైపులైన్ వేయుట కోసం మార్గాన్ని పరిశీలించినట్లు ఆకుల బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగావతి, నార్పల పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ జనార్ధన్ ,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా దినసరి, వారపు సంత పన్నువసూళ్ల బహిరంగ వేలం

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం మున్సిపాల్టీ లోని దినసరి, వారపుసంత కూరగాయల మార్కెట్ లో 2025 ఏప్రిల్ 1 నుండి 2026 మార్చి 31వ తేదీ వరకు పన్ను (గుత్త) వసూలు చేసుకోవడానికి గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన బహిరంగ వేలం సజావుగా జరిగింది. మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప, కమీషనర్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలంలో దినసరి సంత గుత్త వసూళ్లు చేసుకోవడం కోసం మున్సిపల్ అధికారులు సగటున రూ.29.77 లక్షలుగా నిర్ణయించారు. వేలం పాడడానికి 16 మంది రూ.50 వేల వంతున డిపాజిట్లు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొన్నారు. వీరిలో నాయకుల మల్లికార్జున (మలకన్న) రూ.29.90 లక్షలకు వేలం దక్కించుకున్నారు. ఈ మొత్తానికి జీఎస్టీ, స్వీపర్ ల చార్జి అదనంగా వసూలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే ప్రతి గురువారం జరిగే కూరగాయల మార్కెట్ వారపు సంతలో గుత్త



వసూళ్లు చేసుకోవడం కోసం అధికారులు రూ.9.75 లక్షలు నిర్ణయించారు. దీనిని నాయకుల ఆంజనేయులు(పైతోట అంజి) రూ.9.83 లక్షలకు బహిరంగ వేలంలో దక్కించుకున్నారు. కాగా జంతువధ శాల (కబేళా) పన్ను గుత్త వసూళ్లకు జరగాల్సిన వేలం వాయిదా పడింది.ఈ కార్యక్రమంలో ఆర్ఓ కొండన్న, ఆర్ఐ సత్యనారాయణ, ఆర్ఐ2 హరిప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్కంఠ రేకెత్తిస్తున్న ఎంపీపీ ఎన్నిక

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎటువంటి ఉప సంహరణ చేసుకోక పోవడంతో, అభ్యర్థుల యొక్క నామినేషన్ నిబంధనల ప్రకారం వ్యతిరేకించబడినట్లు ఎన్నికల అధికారి సుదర్శన్ తెలిపారు. నేడు 28వ తేదీ శుక్రవారం అభ్యర్థుల అభ్యర్థన మేరకు ఉదయం 10 గంటల లోపు షెడ్యూల్ దాఖలు చేయాలని ఈ సందర్భంగా ఎన్నికల అధికారి సుదర్శన్ అభ్యర్థులను కోరారు. గురువారం జరిగిన టువంటి ఎంపీపీ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు డిఎస్పీ శివ నారాయణస్వామి ఆధ్వర్యంలో సి.ఐలు నిరంజన్ రెడ్డి, నాగేంద్ర, ఎస్సైలు వలిభాష, గోపి, నరసింహుడు, పోలీసు సిబ్బంది పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

**పార్టీ కండవాలు వైసీపీ సభ్యులు హాజరు :** మండల ఎంపీపీ ఎన్నిక సందర్భంగా మండలంలోని వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు పార్టీ కండువాలు ధరించి ఎంపీడీవో కార్యాల యంలోకి వచ్చారు. దీనికి తోడు మండల అధ్యక్షుడు ఎంపిక సందర్భంగా పదుల సంఖ్యలు పోలీస్



సిబ్బంది పటిష్ట బందోబస్తు చర్యల్లో పాల్గొనడం జరిగింది. దీనితో ఉదయం నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు మండల కేంద్రంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అనంతరం ఎన్నికల అధికారి సుదర్శన్ ఎంపిపి ఎన్నిక రేపటికి వాయిదా వేసినట్లు ప్రకటించడంతో ఉత్కంఠకు స్థిరపడింది.

**నేడు ఏం జరుగుతుందో..** గాండ్లపెంట మండలం ఎంపీపీ ఎన్నిక జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. తెలుగు దేశం పార్టీ ఎంపీపీ స్థానం కైవసం చేసుకుంటుందని ఇప్పటికే కొందరు బహిరంగంగా వ్యాఖ్యానాలు చేస్తున్నారు. మరోవైపు ఎంపీటీసీల బలం మాకే ఉంది.. వైసీపీకి చెందిన వారే ఎంపీపై పదవిలో కూర్చుంటారు అన్న ధీమాను వైయస్ ఆర్సీపీ పార్టీ నాయ కులు వ్యక్తం చేస్తున్నారు.

## కనేకల్లు ఎంపీపీగా వండ్రప్ప ఎన్నిక

### ఇది సమిష్టి విజయం - మెట్టు గోవింద్ రెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ ఎంపీపీ ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి గరుడ చెడు వండరప్ప విజయం పట్ల రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ప్రజాప్రతి కార్యాలయం నందు ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో కనేకల్ ఎంపీపీ ఎన్నికల్లో ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వండ్రప్ప విజయం వైసిపి వర్గాలలో నూతన ఉత్సాహం వచ్చిందన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఎంపీపీ అభ్యర్థి విజయానికి అండగా నిలబడిన ఎంపీటీసీలను మెట్టు గోవింద్ రెడ్డి అభినందించారు. ఇదే స్పూర్తితో రాబోయే ఏ ఎన్నికల్లో అయిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, కన్వీనర్ పాట్టిల్ బ్రహ్మానంద రెడ్డి, కేశవరెడ్డి రూరల్ బ్యాంకు అధ్యక్షులు తిమ్మప్ప చౌదరి, మాజీ అధ్యక్షులు మారెన్న, ఎంద్రకాయల వండ్రప్ప, నీలావతి, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ కాలువ చొరవతో తీరిన నీటి కష్టాలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ పరిధిలోని బ్రహ్మస ముద్రం గ్రామ ప్రజలు వేసవి కాలంలో నీటి ఇబ్బందులు తీవ్రంగా ఎదుర్కొనే వాళ్ళు. బ్రహ్మసముద్రం గ్రామం బీసీ కాలనీ మరియు ఎస్సీ కాలనీలో నీటి సమస్యను రాయదుర్గం శాసనస భ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు చొరవతో నూతన తాగు నీటి చేతి పంపును కొత్తగా ఏర్పాటు చేసిన బ్రహ్మసముద్రం నెట్టికల్లప్ప కుమారుడు రఘు ఆధ్వర్యంలో బోరు వేయించి అమర్చి దాహం తీర్చారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ఖాజాపిరా, బిటి వన్నూరుస్వామి, పవన్, దూదేకుల అల్లిపిరా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నియోజక వర్గంలో రెండు పెట్రోల్ బంకుల్లో దోపిడీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ఆమిద్యాల, వజ్రకరూర్ మండల కేంద్రంలో రెండు పెట్రోల్ బంకుల్లో ఆరుగురు దుండగులు దోపిడీకి పాల్పడి నగదు తీసుకెళ్లిన ఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు. నిన్నటి రోజు తెల్లవారుజామున బొలోరో వాహనంలో వచ్చిన 6మంది దుండగులు ఆమిద్యాల హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద వాహనం ఆపి, అక్కడున్న సిబ్బందిని బెదిరించి, సీసీ కెమెరాలను ధ్వంసం చేసి, సుమారు రూ.2.20లక్షలు దోపిడీ చేసి, నగదు తో పాటు అక్కడున్న హార్డ్ డిస్కులు తీసుకెళ్లారు. అదే వాహనంలో వజ్రకరూర్ మండల కేంద్రం లో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో దోపిడీకి పాల్పడి రూ.1.20లక్షలు ఎత్తుకెళ్లారు. పోలీసులు ఒక కెమెరా లో నిక్షిప్తమైన దృశ్యాలను పరిశీలించగా దుండగులు బొలెరో లగేజీ వాహనం కెఏ 21 ఏ2745 వాహనంలో వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఒక్క నియోజకవర్గాల్లో పై తెలిపిన వాహనం కనిపిస్తే పోలీసులకు సమాచారం తెలపాలని ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు ప్రకటించారు.

## నెల ఆఖరులోపు రేషన్ కార్డులోని ప్రతి ఒక్కరు ఈకెవైసి చేసుకోండి : తహశీల్దారు రమాదేవి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుంతకల్లు మండలం పరిధిలో రేషన్ కార్డు కలిగిన ప్రజలందరూ సంబంధిత రేషన్ షాప్ డీలర్ వద్ద ఉన్న జాబితాలో వేలిముద్రలు వేయని వారు ఈ నెల ఆఖరులోపుగా అనగా 31-3-2025 లోగా పూర్తి చేసుకోవాలని తహసిల్దారు రమాదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కేవైసీ పూర్తికాని రేషన్ కార్డులలోని సభ్యులకు సంబంధించి ఏప్రిల్ మాసం నుంచి నిత్యవసర సరుకులలో కోత విధించవచ్చునని , కావున బియ్యం కార్డు కలిగిన ప్రజలు మీ యొక్క రేషన్ కార్డుకు సంబంధించి ఈ కేవైసీ ను సంబంధిత రేషన్ షాపు డీలర్ వద్ద గాని గ్రామ రెవెన్యూ అధికారి వద్ద గాని పూర్తి చేసుకోవలసిందిగా తెలియజేయడమైనది.




# మున్సిపాలిటీకి ఆదాయం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్దాం..

**- మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**

**- తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాం -ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి**

**- వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కౌన్సిల్ సమావేశం**

తాడిపత్రి మేయర్ న్యూస్ :తాడిపత్రి పురపాలక సంఘంలో గురువారం మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో ఎజెండాలో పొందుపరిచిన 14 అంశాలపై వివరించారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా చేపట్టే మరమ్మతుల ప్రధాని అంశాలను పొందుపరిచారు. ఈ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి లోకేష్ ను కలిసినప్పుడు ఆయన తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధికి నేను పోటీ అన్నారని తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ కి ప్రస్తుతం ఉన్న ఆదాయాన్ని పెంచడానికి మున్సిపల్ కమిషనర్ తో చర్చించినట్లు తెలిపారు. అలాగే మునిసిపాలిటీలో ఆదాయం, అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరం ఆలోచించి ముందుకెళ్దామని సూచించారు.అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి ఒక రోజు పల్లె, మరొక రోజు పట్టణం లో పర్యటిస్తానని ఆయన తెలిపారు. ప్రస్తుతం వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పట్టణం నుంచి పల్లె వరకు త్రాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్టు ఆయన తెలిపారు. అనంతరం ఎజెండాలో 4 అంశంపై మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి స్పందించారు. భగత్ సింగ్ నగర్ లో ఇల్లులేని నిరాశ్రేయల కోసం షెల్డర్ ఏర్పాటుపై 30వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. అలాగే 5 వ అంశం ఆమోదంపై ఆర్వో ప్లాంట్ల పునరుద్ధరణ కోసం చేపట్టబోయే మరమ్మత్తులను వివరించారు. అలాగే మున్సిపాలిటీ పై ఇటువంటి భారం లేకుండా చెత్త సేకరణకు 36 వార్డులకు36 వాహనాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆ వ్యర్థాలతో వచ్చే ఆదాయం ఆ వాహన నిర్వాహకునికి కేటాయిస్తామన్నారు.

# మామ కల్లు మామ...

**అనంతపురం మేజర్ న్యూస్ :** పేరుకే కల్లు... అసలు ఈ వ్యాపారంలో ఇంత మొత్తం చలామణి అవుతుందా అన్న అనుమానం రాకపోదు. అయితే... ఇది ముమ్మాటికి నిజం. ప్రతియేట కోట్లాది రూపాయల వ్యాపారం నడుస్తోంది. అసలు సిసలు కల్లు విక్రయిస్తే ఈ మొత్తంలో 25 శాతం డబ్బులు కూడా రావన్నది నిష్టూర సత్యం. అదే ఆ కల్లులో డైజోఫామ్ తో పాటు మరో మూడు కెమికల్స్ కలిపి విక్రయిస్తే కాసుల వర్షమే కురుస్తుంది.

**ఎవరా కల్లు మామ..? :** అనంతపురం అర్బన్ పరిధిలోని తొమ్మిది కల్లు దుకాణాలను ఏలుతున్న ఆ కల్లు మామ ఎవరన్నా చర్చ సర్వత్ర ఆసక్తి రేపుతోంది. పైకి కనిపించకుండా.. లోలోనే వ్యవహారం చక్కబెడుతున్న ఆ కల్లు మామ అసలు వ్యవహారం వెలుగులోకి రాబోతోంది. విషపూరిత రసాయనాలను కలుపుతూ... అమ్మలాంటి ఎల్లమ్మ ను కల్తీ చేసి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నాడు. అనంతపురం లోని కళ్యాణదుర్గం రోడ్డు బ్లాక్ అండ్ వైట్ బార్, సంగమేశ్వర సర్కిల్, రాంనగర్ మోరి, గుత్తి రోడ్డు తుమ్మల మారెమ్మ గుడి, జాకీర్ కొట్టాల, రాజీవ్ కాలనీ, టీవీ టవర్ తదితర ప్రాంతాల్లోని దుకాణాలకు రాయల్ నగర్ లోని రేణుక ఎల్లమ్మ దేవాలయం స్టాక్ పాయింట్ నుండి కల్లు సరఫరా చేస్తున్నారు. అయితే వాస్తవానికి ఒక్కో దుకాణానికి ఈదుల నుండి వచ్చే కల్లు తక్కువ మోతాదులో వచ్చినప్పటికీ.. అందులో రసాయనాలను కలపడం ద్వారా ఒక లీటర్ కు 10 లీటర్లకు పైగా కల్తీకల్లు తయారవుతోంది.

**మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు.. :** అనేక దుకాణాల్లో కల్లు కల్తీ అవుతుందన్న విషయం జగమెరిగిన సత్యం. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆ కల్లు మామ భరతం పట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు నెలవారీ గా షాపుల వారీగా మామూళ్ల మత్తులో జోగుతున్నారు. ఎక్కడా దాడులు చేసి, చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తు నుండి బయటపడి కల్తీకల్లు బారి నుండి ప్రజలను కాపాడుతారా...?

## మంచినీటి చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలి

**మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రం లోని పలు మండలాల నుంచి పట్టణానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు, వాహనదారుల దాహం తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముఖ్యమైన కూడళ్లలో చలి వేంద్రాలు ఏర్పాటు చేసి తమ దాతృత్వం చాటుకోవాలని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పిలుపునిచ్చారు. గురువారం ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ గ్రామ సర్పంచ్ మీనుగ లలిత, తెదేపా నాయకులు ప్యారం కేశవానంద, పంచాయితీ గౌరవ సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని నాలుగు చోట్ల మంచినీటి చలివేంద్రాలు లాంఛనంగా ప్రారంభించారు. తొలుత చర్చి సర్కిల్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రజల రద్దీ ఉండే గుంతకల్లు బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, కాలేజ్ గేటు పక్కన ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. వివిధ పనుల కోసం గ్రామాలనుంచి ఎంతోమంది ప్రజలు పట్టణ కేంద్రానికి వస్తుంటారని, ప్రారంభంలోనే వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చాలన్న ఉద్దేశంతో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గౌరవ సభ్యులు నిరంజన్ గౌడ్, రామాంజనేయులు, వేల్పుల వాసు, చేజాల ప్రభాకర్, శర్మాస్, మీనుగ బసవరాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో వడదెబ్బ పై అవగాహన కార్యక్రమం



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు వేసవికాలంలో ప్రజలకు వడదెబ్బ పైన గురించి గురువారం గురువారము ప్రజలకు వైద్యులు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఈ వేసవి కాలంలో ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నది, ఉదయం 10 గంటల నుండి మొదలుకోని సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది, కాబట్టి బయట ఎండలో ప్రజలు ఎక్కువగా తిరగరాదని ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు మీ వెంట నీరు తీసుకువెళ్లాలని, ప్రజలు నల్లటి దుస్తులు ధరించరాదని, కాళ్లకు చెప్పులు లేకుండా తిరగరాదని, తలమీద టోపీ లేదా తలపాగా ధరించి బయటకు వెళ్లాలని డాక్టర్లు సూచించారు. ఈ వేసవిలో ఎవరైనా ఎక్కువ సమయం ఎండలో పనిచేసే వారికి ఒక వేళ తీవ్రమైన తలనొప్పి మరియు తల తిరగడం నీరసం, నోట్లో వికారం, వాంతులు అవడం, గుండె కొట్టుకోవడం, కండరాల నొప్పులు, ఇంకా జ్వరం, నాలుక ఎండిపోవడం, స్పృహ కోల్పోవడం, ఒళ్లంతా చెమటలు, చర్మం ఎర్రగా అవడం మరియు గుల్లలు లక్షణాలు వంటివి కనిపిస్తే వెంటనే మీ దగ్గరలో ఉన్న ఆసుపత్రికి రావాలని డాక్టర్లు సూచించారు. జాగ్రత్త తీసుకోవాలి, వడదెబ్బకు సంబంధించిన కొన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రాజేశ్, సిస్టర్స్ సిద్దేశ్వరి, శ్యామల పాల్గొన్నారు.

## ఆస్తి కోసం తండ్రిని చంపిన కేసులో కొడుకు అరెస్ట్

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన అర్బన్ సీఐ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం మండలం టి.వీరాపురం గ్రామంలో ఆస్తిలో వాటా ఇవ్వనని చెప్పిన తండ్రి మోదూరు సుంకప్ప (75) ను గొడ్డలితో నరికి చంపిన కుమారుడు మోదూరి వన్నూరుస్వామి (45) ని గురువారం ఉదయం కుంటుమారెమ్మ గుడి వద్ద అరెస్ట్ చేసి, గొడ్డలి స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మృతుడు సుంకప్ప కున్న తోటలో వాటా ఇవ్వాలని గత ఐదేళ్లుగా తండ్రీ కొడుకుల మధ్య గొడవలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తండ్రిపై కుమారుడు కక్ష పెంచుకున్నాడు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో మంచం మీద పడుకుని ఉన్న తండ్రి సుంకప్పను కుమారుడు వన్నూరుస్వామి గొడ్డలితో మెడపైన, రెండు మోకాళ్ల పైన నరకగా, సుంకప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు భార్య గంగమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, గురువారం అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు.

## నరసాపురం గ్రామానికి రెగ్యులర్ విఆర్ఓను నియమించండి

**గ్రామ రెవెన్యూ సమస్యలు ఉంటే ఎవరితో చెప్పుకోవాలి : గ్రామ టిడిపి నాయకులు నరిగన్న**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : గత తొమ్మిది నెలల నుంచి నరసాపురం గ్రామానికి రెగ్యులర్ విఆర్వో, రెగ్యులర్ సర్వేయర్ లేక ఇంచార్జ్ విఆర్ఓ, సర్వేయర్ లతో గ్రామ ప్రజలు అనేక రెవిన్యూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నరిగన్న ఆవేదన వ్యక్తం చేశారు. నరసాపురం గ్రామ పరిధి లోని నరసాపురం, యలగల వంక, యాలగలవంక తండా, రమనేపల్లి, బ్రాహ్మణపల్లి, తాండ గ్రామాలు ఉన్నాయని, గత 9 నెలలగా గ్రామంలో రెగ్యులర్ విఆర్ఓ, సర్వేయర్ లేకపోవడంతో రెవెన్యూ సమస్యలు ఎక్కడ ఆక్కడే నిలిచిపోయాయని ఈ విషయంపై తహసిల్దార్ కు ఎన్నోసార్లు చెప్పిన రెగ్యులర్ విఆర్ఓ, సర్వేయర్ ను నియమించలేక పోయారని, కావున ఇప్పటికైనా అధికారులు రెగ్యులర్ విఆర్ఓ, సర్వేయర్ ని నరసాపురం గ్రామానికి నియమించాలని గ్రామ ప్రజలు, నాయకులు, అధికారులను విన్నవించుకుంటున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలని అన్నారు.

## మండల పరిషత్ రెండో ఉపాధ్యక్షులుగా ఈడిగ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో గురువారం మండల పరిషత్ రెండో ఉపాధ్యక్షుని ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఎన్నికల అధికారి జిల్లా బీసీ సంక్షేమ సహాయ సంచాలకురాలు కుష్బూ కొఠారి, ఎంపీడీవో రవి ప్రసాద్ తో కలిసి ఉపాధ్యక్షుని ఎన్నిక నిర్వహించారు. సమావేశానికి మండల ప్రాదేశిక సభ్యులు 19మంది హాజరయ్యారు. ఎంపీటీసీ ఈశ్వర్ బాబు రెండో ఉపాధ్యక్షుడిగా ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్ ను ప్రతిపాదించగా ప్రాదేశిక సభ్యురాలు కురుబ లక్ష్మీదేవి బలపరిచారు. మిగిలిన 17 మంది ప్రాదేశిక సభ్యులు చేతులెత్తి ఈడిగ ప్రసాద్ కు తమ మద్దతు ప్రకటించారు. దీంతో ఎన్నికల అధికారి కుష్బూ కొఠారి రెండో మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా ఈడిగ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఆయనకు నియామక ధ్రువీకరణ పత్రం అందించి ఆయన చేత ప్రమాణం చేయించారు. దీంతో వైకాపా శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

## గార్లదిన్నెలో చలివేంద్రం ఏర్పాటు




**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సర్కిల్ నందు గురువారం చలివేంద్ర ఏర్పాటు చేసిన ఎంపీడీవో యోగానంద రెడ్డి . ఈ కార్యక్రమంలో యు వో ఆర్ డి దామోదరమ్మ, పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ టిడిపి నాయకులు గుత్తా హరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్మానం చారిత్రాత్మకం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** 30 ఏళ్లుగా దళితులు వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటానికి మొదట్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడి ఉన్నారని, ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రాత్మకమని ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, తెదేపా నాయకులు జిల్లా విజిలెన్స్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి, వార్డు సభ్యులు రామాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని స్వాగతిస్తూ గురువారం స్థానిక గడియార స్తంభం వద్ద తేదేపా ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. 2002-2004 మధ్య ముఖ్యమంత్రిగా చంద్రబాబు వర్గీకరణ అమలు చేయగా సుమారు 50 వేల మంది మాదిగలకు ఉద్యోగాలు దక్కడం గొప్ప విషయమని కొనియాడారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలును అంగీకరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం మాదిగలు అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వానికి మాదిగలు ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, వార్డు సభ్యులు మీనుగ రవి, లత్తవరం చంద్ర, కౌకుంట్ల సురేష్, శంకరయ్య, మధు, రమేష్, శివ, ఓబన్న, దేవరాజ్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద కేంద్ర పరిశీలన

### సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశం

**పంచాయతీ కార్యక్రమలు నిరంతరం సక్రమంగా జరగాలి**

**చెత్త నుండి సంపద కేంద్రాలపై ప్రజలకు అవగాహన**

**డిపిఓ నాగరాజు నాయుడు సూచన**



**గార్లదిన్నె మజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుదే డు గ్రామంలో ఉన్న సంపద సృష్టి కేంద్రాన్ని డిపిఓ నాగరాజు నాయుడు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంపద సృష్టి కేంద్రంలోని తొట్టెలలో తయారవుతున్న వర్మీకంపోస్టు సేంద్రియ ఎరువును ఆయన పరిశీలించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని చెత్తను సేకరించే సిబ్బంది తడి, పొడి చెత్తగా వేరు చేసే ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలన్నారు. సంపద సృష్టి కేంద్రాల తొట్టెల్లో తడి చెత్త కుళ్ళబెట్టి వానపాములు వదిలి వర్మీ కంపోస్ట్ తయారు చేసుకోవడం ద్వారా పంచాయతీ ఆదాయం సృష్టించుకోవా లన్నారు. గ్రామ పంచాయతీ ల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం సక్రమంగా జరగాలని కార్యదర్శులకు సూచించారు.అలాగే ఇంటి నుండి పని చేసే సర్వే, ఆధార్ లేని పిల్లల సర్వే, నాన్ రెసిడెంట్ సర్వే మొదలైన వాటి యొక్క ధృవీకరించబడిన సర్వే స్థితి కూడా మంచి స్థితిలో ఉందన్నారు . సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి దామోదరమ్మ, సర్పంచ్ శివాంజనేయులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోడులింగాల శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం ..

▸▸ మొదటి పేజీ తరువాయి



కలపను అందజేయడం అభినందనీయమని కూడేరు మండల శివ పార్వతుల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేవాలయం వద్ద మహిళా శివభక్తులకు కనీస వసతులలో భాగమైన స్నానపు గదులు, బట్టలు మార్చుకునే గదులు, మహిళా రక్షణ గదులు ఇప్పటివరకు లేకపోవడం బాధాకరమైన విషయ మని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకున్న ఈవో రమేష్ బాబు యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులకు సంకేతాలిచ్చారు. ఇక నూతన రథం తయారీ కోసం మండలంలోని పలువురు భక్తులు లక్షలాది రూపాయలు విరాళాలుగా అందిస్తున్నారు. చాలా సంవత్సరాలుగా జరగని అభివృద్ధి పనులు ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు ముందే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి పనులు పూర్తి చేయాలని గ్రామ పెద్దలు అకుంఠిత దీక్షతో కలిసికట్టుగా ముందుకు సాగుతున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ కూడేరు జోడులింగాల శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి సహకరించాలని దేవాలయం అభివృద్ధి చేసే గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేస్తున్నారు. 15 రోజులలో జరగబోతున్న స్వామివార్ల బ్రహ్మోత్సవాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో జరిగిన రథోత్సవానికి ఈ ఏడాది జరిగే రథోత్సవానికి చాలా తేడా ఉంటుందని, భారీగా కూడేరు మండలం స్వామివార్ల భక్తులు బంధు గణాన్ని రథోత్సవానికి ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా గ్రామ పెద్దలందరూ అభివృద్ధి పనులపై పనులపై దృష్టి సారించడం అభినందనీయమని శివ భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఈవో రమేష్ బాబుకు, గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తనిఖీ



**వజ్రకరూర్, మేజర్ న్యూస్:** మండల ంలోని గూళ్యపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రెండో తరగతి చదివే విద్యార్థుల ఆంగ్ల బోధన పురోగతిని పరిశీలించారు. విద్యార్థులు ఆంగ్లమునందు ఏవిధంగా చదువుతున్నారో ఆరా తీసి, ఆంగ్లం బాగా చదివిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పవన్ మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వైస్ ఎంపీపీ ఎన్నికలు

### వైస్ ఎంపీపీ 1 గా వజ్రహెూన్నూరు ఎంపీటీసీ అరుణ్ కుమార్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మండల ప్రత్యేకాధికారి, ఎన్నికల అధికారి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన వైస్ ఎంపీపీ 1 ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. మొత్తం 11 మంది ఎంపీటీసీలు ( ఎంపీపీ, వైస్ ఎంపీపీ2 తో కలిసి ) హాజరు కాగా ఎన్నికల అధికారి చేతులెత్తే పద్ధతిలో ఎన్నిక ఉంటుందని ముందుగా వివరించారు. అనంతరం వైస్ ఎంపీపీ గా వజ్ర హెూన్నూరు అరుణ్ కుమార్ ను జుంజురాంపల్లి ఎంపీటీసీ సురేష్ ప్రతిపాదించగా, బీఎన్ హళ్లి ఎంపీటీసీ లక్ష్మి బలపరిచారు. మిగిలిన వారంతా చేతులెత్తి ఏకగ్రీవంగా ఆరుణ్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి శ్రీనివాస్ యాదవ్ అరుణ్ కుమార్ ను ఎన్నికైనట్లు ప్రకటించి, ప్రమాణ స్వీకారం చేయించి, డిక్లరేషన్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ ఆరుణ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకముంచి వైస్ ఎంపీపీ1 ఎన్నుకున్నందుకు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి , నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి, మండల కన్వీనర్ రామాంజినేయులు



మరియు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు అన్నారు. కాగా వైస్ ఎంపీపీగా ఉన్న కావలి సత్యనారాయణ నాయుడు 2022 నవంబర్ 16వ తేదీ రాత్రి గుమ్మగట్ట మండలం దేవరెడ్డిపల్లి క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఈ ఎన్నిక నిర్వహించారు. వైస్ ఎంపీపీ1 గా ఏకగ్రీవంగా ఎన్నికైన అరుణ్ కుమార్ ను ఎంపీపీ విద్యావతి, జడ్పీటీసీ మల్లికార్జున, కో ఆప్షన్ సభ్యులు దిలావర్ భాష ఎంపీడీఓ కొండన్న, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది అభినందించారు. వైస్ ఎంపీపీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అర్బన్ సీఐ జయానాయక్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో కల్చరల్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ

**హిందూపురం మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణం లోని పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన కల్చర్ సెంటర్ కు గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్షయపాత్ర వ్యవస్థాపక ఉపాధ్యక్షులు హరే రామ హరే కృష్ణ మూమెంట్ ఉపాధ్యక్షులు చంచల పతి ప్రభు స్థానిక ఇంచార్జి భక్త వృంద మునిసిపల్ చైర్మన్ డి .ఈ.రమేష్ కుమార్ ,తెదేపా నియోజకవర్గం సమన్వయకర్త శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, విశ్రాంత డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం హెూమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూ వరాహ హెూమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అనంతరం దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు .ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేవాలయం ఒక ఆధ్యాత్మిక కేంద్రమే కాదు జ్ఞానం ప్రసాదించే కేంద్రంగా భవిష్యత్తులో రూపు దిద్దు కుంటుంది అన్నారు. హిందూపురంలో మొట్టమొదటిసారిగా హరే రామ్ హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో హరే కృష్ణ మందిర్ కల్చరర్ నిర్మాణానికి స్థలం అందించిన మున్సిపల్ శాఖ వారికి, ఎమ్మెల్యే బాలకృష్ణకు హరే రామ




హరే కృష్ణ మూమెంట్ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా త్వరలో దేవాలయ నిర్మాణం భక్తుల సహకారంతో కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, వెంకట్, నాగేంద్ర, అంజలి రెడ్డి, నాగేంద్రమ్మ, దుర్గా మంజుల, నాగమణి, వాల్మీకి కురువ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు బీవనహళ్లి ఆనంద్, పరిమళ, విశ్వహిందూ పరిషత్ చారు కీర్తి, నవీన్ కుమార్, బిజెపి నాయకులు కే.వి చలపతి,ఆదర్శ్ కుమార్,జనసేన నాయకులు నిమ్మకాయల రాము, తెలుగుదేశం పార్టీ నాయకులునెట్టప్ప, అమర్నాథ్, ప్రియా, గంగాధర్ ,భాస్కర్, డైమండ్ బాబా, సుమోసిన, దుర్గా నవీన్, భార్గవ్, చింటూ, హరీష్, నాగేంద్ర, మహిళా నాయకురాలు వెంకటలక్ష్మి, ఆరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జరుట్ల రామలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ 4 లక్షల 38 వేలు



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జరుట్ల రాంపురం లో వెలసిన శ్రీ జరుట్ల రామలింగేశ్వర స్వామి వారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలు లెక్కించినట్లు దేవాలయ కార్యని ర్వహణ అధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. గురువారం ఏడాది పాటు భక్తులు హుండీలో సమర్పించిన నగదును దేవదాయ శాఖ తనిఖీ అధికారి కె రాణి పర్యవేక్షణ లో లెక్కించినట్లు ఈవో అంగదాల కృష్ణయ్య చెప్పారు. గ్రామ పెద్దల సమక్షంలో హుండీలో నగదు కానుకలు లెక్కించగా ఆలయానికి రూ.4,38, 212లక్షల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ముగిసిన అనంతరం భక్తాదులు హుండీలో స్వామివారికి సమర్పించిన నగదు కానుకలను లెక్కించుట ఇక్కడ ఆనవాయి తీగా వస్తోందని దేవాలయ కార్యనిర్వహణ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తిరుపాల్, గ్రామ పెద్దలు జి రామాంజనేయులు, జి. నరసప్ప, టి. చెన్నప్ప, వి. సుబ్బారెడ్డి, కె. నరసింహ, ఎం. మల్లికార్జున, ఎస్. లక్ష్మీరెడ్డి, వి. రాము, వి. రామాంజనేయులు నాయక్, అర్చకులు నాగరాజు స్వామి, రాజేంద్ర స్వామి, మంజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మెగా అభిమానాన్ని చాటుకున్న చలపతి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** మెగా కుటుంబానికి వీర విధేయులు.. మెగాస్టార్ చిరంజీవి సీనియర్ అభిమానులు అంగడి చలపతి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా నిర్వహిం చిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి తన మెగా అభిమానాన్ని చాటుకున్నారు. చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షు లు భవాని రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం రక్తదానం చేసిన అభిమానులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ అభిమానులు చంద్రమౌళి, షామీర్, సురేష్, నాగేంద్ర హుస్సేన్ సాగర్ వెంకటనారాయణ విజయ్ మధు, జనసేన పార్టీ నాయకులు, రామ్ చరణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జయపురంలో భూముల రీ సర్వే రైతులకు నోటీసులు అందజేత.



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోని జయపురం గ్రామం నందు భూములు రీ సర్వే లో భాగంగా రైతులకు నోటీసు లు అందజేసి భూములు రీ సర్వే ప్రారంభించడం జరిగి నది, వారికి సంబంధించి గురువారం గ్రౌండ్ వాలిడేషన్ రైతుల సమక్షంలో రెవెన్యూ అధికారులు రైతులకు తెలియజేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ తహసీల్దార్, మహబూబ్ బాషా, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, వీఆర్వో సాకే గోపాల్ మండల సర్వేయర్, గ్రామ సచివాలయ అధికారులు రైతులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## శ్రీ లిసంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి

### 25,555 రూపాయలు విరాళంగా అందజేసిన

### శ్రీ సంగమేశ్వర స్కూల్ అధినేత లోకనాథ్



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయ నూతన రథ నిర్మాణానికి కూ డేరు గ్రామానికి చెందిన శ్రీ సంగమేశ్వర స్కూల్ అధినేత లోకనాథ్ 25,5 55,రూపాయలు నగదును కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ పూజారి మహే స్వామికి అందజేశారు, ఈ సందర్భంగా లోకనాథ్ మాట్లాడుతూ.. భక్తుల కొంగుబంగారమైన సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి, సంగమ్మ సంగమేశ్వరుడు యొక్క ఆశీస్సులతో ఉడతా భక్తిగా నగదును ఆలయ అభివృద్ధికి విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు, ఇంకా దాతలు ఆలయ అభివృద్ధికి ముందుకు రావాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లోకనాథ్ అనసూయ హేమంత్ వందన భాస్కర్ ఉషారాణి పూజారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వానికి ప్రతీక రంజాన్ మాసం

## - నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : దాతృత్వానికి ప్రతీక రంజాన్ మాసమని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని నగరం లోని 42వ డివిజన్ లో కార్పొరేటర్ రహంతుల్లా, 43వ డివిజన్ లో సయ్యద్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో వేర్వేరుగా అందించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందన్నారు. పేదలు కూడా సంతోషంగా పండుగ జరుపుకోవాలన్న భావనతో రంజాన్ తోఫాలు అందించడం అభినందనీయమన్నారు. ఆయా కార్యక్రమాలలో వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రా రెడ్డి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కార్పొరేటర్లు ఇషాక్, కమల్ భూషణ్, శ్రీనివాసులు, మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగజ్ ఘర్ రిజ్వాన్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, వైఎస్ఆర్ సీపీ నాయకులు కాకర్ల శీన, షేక్షావలి, సయ్యద్ ఇమ్రాన్, సయ్యద్ అబ్దుల్ ,సయ్యద్ అమాన్, సయ్యద్ ఉమేరా, కిషోర్, రమణ షేక్ష, జహీర్, దాదు, రామచంద్ర, ఖాజా తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కుట్టు మిషన్ పథకం సద్వినియోగం చేసుకోండి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మునిసిపల్ కార్యాలయం నందు బీసీ కార్పోరేషన్ ద్వారా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం మహిళలకు ప్రత్యేకంగా 5000 కుట్టు మిషన్ లను పంపిణీ చేయించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారన్నారు. ఇందుకోసం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తో ప్రత్యేకంగా మాట్లాడి పురం మహిళలకు లబ్ధి చేకూర్చరన్నారు. ఈ శిక్షణలో భాగంగా 10 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి, బీసీ లు ఈ బీసీలు చెందినవారు వార్డు సచివాలయం నందు కావలసిన ధ్రువీకరణ పత్రములతో నమోదు చేసుకొని, 90 రోజులలో ఇచ్చే ఉచిత శిక్షణ పొందుతూ 75% హాజరు తగ్గకుండా వుంటే ఉచిత కుట్టు మిషన్ ను మరియు సర్టిఫికెట్ ను ఎంఎల్ఏ చేతుల మీదుగా పంపిణీ చేయబడుతుందన్నారు. అనంతరం ఇటీవల మెప్మా గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన సర్టిఫికెట్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉభయ జిల్లాల ట్రైనింగ్ భాగస్వామి రవి నాయక్, బిసి కార్పొరేషన్ కో ఆర్డినేటర్ పావన, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, మున్సిపల్ కౌన్సిలర్సు అంజలి రెడ్డి, రహమత్ బి నాగమణి, దుర్గా మంజుల, టిఎంసి గంగులయ్య, పట్టణ సమాఖ్య విజయలక్ష్మి, నళజాక్షి, అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటలక్ష్మి, నాయకురాలు చెన్నమ్మ, అరుణమ్మ, నాగమణి, సిఓ లు సెల్ఫ్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎగ్గుల శ్రీనివాసులు

## - అనంత వాసి పనితీరుకు అరుదైన రాష్ట్ర గుర్తింపు



అనంతపురం, మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన రోజు నుంచి నేటి వరకు పార్టీ జెండా ఎజెండాగా పెట్టుకొని జగన్మోహన్ రెడ్డికి సైనికుడిగా సుదీర్ఘకాలంగా అనంతపురం జిల్లా నుండి నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేసిన ఎగ్గుల శ్రీనివాసులకు ఎస్సీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా అరుదైన అవకాశం లభించింది. అనంతపురం జిల్లా నుండి ఎగ్గులశ్రీనివాసులకు అవకాశం లభించడంపై ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఆవిర్భవించిన రోజు నుంచి నేటి వరకు అనేక కార్యక్రమాలు చేస్తూ పార్టీ కోసం పనిచేసిన ఎగ్గుల శ్రీనివాసులకు గుర్తింపు ఇవ్వడం నిజంగా హర్షించదగ్గ విషయమని, ఈ అవకాశం ఇచ్చిన జిల్లా రాష్ట్ర నాయకులకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులైనటువంటి నాతోటి కార్యకర్తలకు నాయకులకు అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని నూతనంగా ఎంపికైన ఎగ్గుల శ్రీనివాసులు అన్నారు.

# గంగమ్మ తల్లి విగ్రహం ప్రాణ ప్రతిష్ట కు అనుమతి ఇవ్వాలి : బిజెపి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలో గౌరవ గార్డెన్ పార్కులో వెలిసిన గంగమ్మ తల్లి విగ్రహం ప్రాణ ప్రతిష్టకు అనుమతి ఇవ్వాలని జిల్లా బిజెపి నాయకులు గురువారం అనంత నగరపాలక సంస్థ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , నేషనల్ కౌన్సిల్ నెంబర్ రత్నమయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, హిందూ చైతన్య వేదిక నాయకులు, గౌరవ గార్డెన్ కమిటీ సెక్రెటరీ గాయత్రి మాట్లాడుతూ హిందువుల మనోభావాలను పట్టించుకోకుండా విగ్రహాన్ని తీసుకురావడం ఎంతో బాధాకరం అన్నారు. ఉగాది వస్తున్న సందర్భంలో మాకు అక్కడ గంగమ్మ తల్లి విగ్రహాన్ని తిరిగి తెచ్చి ప్రాణ ప్రతిష్ట చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయులు ,అంజిబాబు, లక్ష్మణ్, నాగరాజు, దామోదర్, చంద్రారెడ్డి, శివ, కాటమయ్య, రవి పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయండి మహాప్రభో ..

# రూ.లక్షల్లో డిపాజిట్ చెల్లించిన నేటికీ అందని ట్రాన్స్ ఫార్మర్లు

## - లబోదిబోమంటున్నారు రైతులు - విద్యుత్ అధికారుల అంతులేని నిర్లక్ష్యం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల కు డిపాజిట్లు రైతులు చెల్లించి సంవత్సరాలు గడుస్తున్నా విద్యుత్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వైఖరి కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతులు కరెంట్ ఆఫీసు చుట్టూ పడిగాపులు కాస్తున్న అధికారులు అందుబాటులో లేకపోవడం, ఉన్నా నిర్లక్ష్య సమాధానం ఇవ్వడం పరిపాటి అయిపోయింది. ఓవైపు విపరీతమైన ఎండల తో ఎండిపోతున్న పంటలు, గడ్డి నీళ్లు లేక అల్లాడుతున్న పశువులు చూసి తట్టుకోలేని రైతులు ఏం చేయాలో తోచని పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి షేక్ సమీవుల్లా వాపోయారు. బిజెపి నాయకులు రైతుల వెంట విద్యుత్ కార్యాలయానికి వెళ్ళగా అక్కడ అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా మాట్లాడుతూ కూడా సరైన సమాధానం ఇవ్వలేదు. లక్షల రూపాయల డిపాజిట్లు కట్టినా ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయకపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.

మండలంలోని ధనియానిచెరువు పంచాయతీకి చెందిన చలపతి అనే రైతు 1,68,000 డిపాజి ట్ చెల్లించి కనెక్షన్ కోసం అధికారుల కాళ్ళ వేళ్ళా పడుతున్నా విద్యుత్ శాఖ ఏఈ పట్టించుకోక పోగా... సమీపం లోని 16 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్ ఉన్నా అందులో కేవలం 5 ఆస్పర్ మోటార్ మాత్రమే నడుస్తోంది. ఇంకా మిగులు కరెం టు ఉంది. ప్రస్తుతానికి మాకు పంటలు ఎండి పోకుండా సర్దుబాటు చేయండి అని వేడుకున్న ఏఈ కనికరించడం లేదని రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం



చేశారు. దిన్నెమీదపల్లి గ్రామానికి చెందిన ఇంద్ర ప్రసాద్ రెడ్డి అనే రైతు గత 7 సంవత్సరాల నుంచి 10 ఎకరాలలో మామిడి తోటను సాగు చేస్తున్నారు. విద్యుత్ లో వోల్టేజ్ కారణంతో కొత్త ట్రాన్స్ఫార్మర్ 25 కెవి ఏ కోసం డిపాజిట్ కట్టి సంవత్సరం దాటి పోయి విద్యుత్ సామగ్రి మంజూరు అయినప్పటికీ సదరు రైతులకు ఇవ్వకపోవ డంతో, ఒకవైపు చేతికొచ్చిన పంట ఎండిపోతోందని రైతు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు షేక్ సమీవుల్లా మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఓవైపు కూటమి ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తుంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేటట్టు వ్యవహరించడం సమంజసం కాదు అనిమందలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు షేక్ ఇంతియాజ్, బిజెపి నాయకులు షేక్ మహబూబ్ బాషా, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల సంరక్షణ మా బాధ్యత : ఆర్డీవో

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : డివిజన్ పరిధిలోని ప్రభుత్వము యొక్క భూములను సంరక్షించుటయే మా బాధ్యత అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలే డివిజన్ పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణ విషయంలో అత్యవసర సమావేశాన్ని కూడా నిర్వహించడం జరిగిందని, పలు రకాల విషయాలను డివిజన్ పరిధిలోని వివిధ ప్రభుత్వ అధికారుల కు సమాచారాన్ని తెలియజేయడం జరిగిందని తెలిపారు. తొలుత గ్రామ టాస్క్ ఫోర్స్ కమిటీని, తదుపరి మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని, డివిజన్ స్థాయి టాస్క్ పోర్ట్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ కమిటీల వల్ల ఎప్పటికప్పుడు ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయ్యాయా, లేదా అన్న విషయాలను వెంటనే తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఒకవేళ ఆక్రమణకు గురి అయితే చట్టం ప్రకారం ఆక్రమణదారులపై కఠిన చర్యలు గైకొని కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ఇప్పటికే డివిజన్ స్థాయిలో రీ సర్వే కూడా



విజయవంతంగా నడుస్తోందని వారు తెలిపారు. టాస్క్ ఫోర్స్ బృందాల ఏర్పాటుతో ప్రభుత్వ భూములు మరింత సంరక్షణలో ఉంటూ భద్రత కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. భూముల రక్షణకు సంబంధించిన సమగ్ర ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎక్కడైనా సరే, ఏ సమయములోనైనా ఆక్రమణ జరిగింది అన్న విషయం తెలిస్తే యుద్ధ ప్రాతిపతకాన చర్యలు గైకొనబడతాయని తెలిపారు. కావున గ్రామ మండల ప్రజలు కూడా ప్రభుత్వ భూముల సంరక్షణపై భాగస్వాములు కావాలని, తద్వారా ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లయితే గ్రామ టాస్కోర్స్ మండల టాస్క్ ఫోర్స్, డివిజన్ టాస్క్ ఫోర్స్ కు వెంటనే సమాచారం అందించాలని వారు తెలిపారు.

# జాతీయస్థాయి జూడో పోటీలకు చిగిచెర్ల

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని లాస్యరెడ్డి ఎంపిక



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : జాతీయస్థాయి జూడో పోటీలకు ధర్మవరం మండల పరిధిలోని చికిచర్ల గ్రామములోని ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న లాస్య రెడ్డి ఎంపిక కావడం జరిగిందని హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, పిడి ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ జూడో పోటీల్లో లాస్య రెడ్డి అనే విద్యార్థిని 48 కేజీల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించడం జరిగిందన్నారు. అనంతరం ఈ విద్యార్థిని జాతీయ పోటీలకు అర్హత సాధించడం జరిగిందన్నారు. ఈ జాతీయ స్థాయి పోటీలు ఈనెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఉత్తరాఖండ్ లో జరిగే జూనియర్ జాతీయ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ తో పాటు పిడి, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ, పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు లాస్య రెడ్డికి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# రొద్దం ఎంపీపీగా నాగమ్మ

రొద్దం, మేజర్ న్యూస్ : రొద్దం మండల ఎంపీపీగా నాగమ్మ



ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు సర్వసభ్య సమావేశం

తలుపుల, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంపీపీ మహమ్మద్ రఫీ నాయక్ అధ్యక్షతన నేడు సర్వసభ్య సమావేశం నిర్వహి స్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి కే. రామా నాయక్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. మండలం లో నెలకొన్న సమస్య లపై, వాటి పరిష్కా రానికి వివిధ ప్రజా సమస్యలపై చర్చించడం జరుగుతుందని కావున ఎంపీటీసీలు, సర్పంచులు, హాజరు కావాలని అలాగే అధికారులు వారి శాఖలో అమలు అవుతున్న పథకాల ప్రగతి నివేదికతో హాజరుకావాలని తెలిపారు. సమావే శానికైనా అన్ని శాఖల అధికారులు హాజరవుతారో,లేదో వేచి చూడాల్సి ఉంది.

# మట్టి, నీరు నమూనా పరీక్షలపై రైతులకు అవగాహన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం కందుకూరు రైతు సేవ కేంద్రం లో రైతులకు మట్టి, నీరు పరీక్షలపై అవగాహన సమావేశాన్ని జై శశికళ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నీరు, మట్టి పరీక్ష కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు రోజా పుష్పలత హాజరై మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లోని మట్టి, నీరు సేకరించి పరీక్షలు చేయించుకొని, ఆ తర్వాత పోషకాల ఆధారంగా పంటలు సాగు, ఎరువులు వాడకం చేస్తే మంచి ఫలితాలు పొందుతారని రైతులకు సూచించారు. అనంతరం రైతులకు మట్టి నమూనాల పరీక్షా ఫలితాలను కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి మురళీకృష్ణ , రైతు సేవా కేంద్రం సిబ్బంది నవనీత ,అపర్ణ, గ్రామ రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు సేవ చేయడంలో నిజమైన సంతృప్తి ఉంది

**– యువర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వాస్పత్రిలో రోగులకు అన్నదానం**



ధర్మవరం మేజర్ న్యూస్: రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తిని కల్గిస్తుందని యువర్స్ పౌండేషన్ అధ్యక్షుడు శీలానాగేంద్ర, ఆస్పత్రి సూపరింటెం డంట్ మాదవిలు తెలిపారు. యువర్స్పౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాస్పత్రిలో 300మంది రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శీలానాగేంద్ర మాట్లాడుతూ.... ఆస్పత్రిలో2008 నుంచి రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని గురువారం మామిళ్ల ప్రసాద్, జయచంద్రరెడ్డి, గుండనాగరాజులు సహకారంతో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వైకె శ్రీనివాసులు, కోటేశ్వరరావు, మల్లికార్జున, గుండాపుల్లయ్య, గీతాలోకేశ్ పాల్గొన్నారు.

## పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సరుకులు



ధర్మవరం మేజర్ న్యూస్: రంజాన్ సందర్భంగా పట్టణంలోని ముస్లీం మైనార్టీ పేద కుటుంబాలకు హజరత్ టిప్పుసుల్తాన్ బృందం ఆధ్వర్యంలో గురువారం నిత్యావసర సరుకులను పంపిణీచేశారు. స్థానిక పీఆర్టీటీ షాదీమహల్లో 200 ముస్లీం పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హజరత్ టిప్పు సుల్తాన్ బృందం సభ్యుల ఆధ్వర్యంలో కొన్నేళ్ల నుంచి పేదలకు సహాయ సహకారాలు అందిసు బిన్నామన్నారు. కరోనా సమయంలో కూడా పలు సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రతి రంజాన్ పండుగ రోజు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంజరుగుతుందన్నారు.

## ఐకెపి కార్యాలయంను అకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీఓ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని డీఆర్డీఏ ఐకెపి కార్యాలయంను శింగనమల ఎంపీడీఓ భాస్కర్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు ఐకెపి కార్యాలయంను తనీఖీ చేసినట్లు వివరించారు. ఐకెపి కార్యాలయంలో ఏపియం, నలుగురు సీసీలు, అకౌంటెంట్, అటెండర్ పనిచేస్తున్నట్లు తెలిపారు. అయితే వీరిలో ఇద్దరు సీసీలు విధులకు గైర్హాజర్ అయినట్లు తెలియజేశారు. మూమెంట్ రిజిస్టర్ ని తనిఖీ చేయగా అందులోను వారి వివరాలు లేవనీ తెలిపారు. విధులకు గైరాజరైన సీసీల పై చర్యలు తీసుకోవాలని ఏపీయంకు ఆదేశాలు జారీ చేశామని ఎంపీడీఓ తెలియజేశారు.

## డీలర్ల సమస్యలను పరిష్కరించండి

**– మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం డివిజన్ పరిధిలోని చెన్నై కొత్తపల్లి మండలానికి చెందిన డీలర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్డిఓ మహేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి తో పాటు స్టోర్ డీలర్లు మాట్లాడుతూ ప్రతినెల ఆరో ప్రకారం మాకు ఇచ్చే బియ్యం పంపిణీలో కోత విధించడం జరుగుతోందని, అలా కాకుండా పూర్తిగా మా కోటాను ఇవ్వగలిగితే ప్రజలకు తప్పకుండా అందరికీ పంపిణీ చేస్తామని తెలిపారు. నిత్యావసర సరుకులు తక్కువ రావడంతో ప్రజలకు తాము ఏ విధంగా పంపిణీ చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి దశలో మా కోట రాకపోవడం, కోత కోయడం వల్ల మాతో పాటు ప్రజలు కూడా ఇబ్బందులకు గురి కావడం సరికాదని తెలిపారు. కందిబేళ్లు మూడు నెలలు గడిచినా రాలేదని జొన్నలు రెండు నెలలు గడిచిన రాలేదని వారు తెలిపారు. స్పందించిన ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ బఫర్ వల్ల మీకు న్యాయం చేయలేకపోతున్నామని, మీ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం జరిగే విధంగా తాను కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టోర్ డీలర్లు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు చేయడమే ధ్యేయం



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : సేవా కార్యక్రమాలు చేయడమే మా ధ్యేయమని గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు, కామేష్, త్రీ లోక్, ఓము దుర్గా, ప్రదీప్, మహేంద్ర, గణేష్, అఖిల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు సినీ యాక్టర్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ హాస్పిటల్ లోని రోగులకు, సాయిబాబా గుడి, గాంధీనగర్, కొత్తపేట, తదితర ప్రాంతాల్లో భోజనపు ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్స్ లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మా హీరో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా పలు సేవా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కావాలన్నదే మా ఆకాంక్ష అని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. పది లక్షల చెక్కు మంజూరు

**–తల సేమియా వ్యాధిగ్రస్తునికి పంపిణీ చేసిన హరీష్ బాబు**



ధర్మవరం మేజర్ న్యూస్: తలసేమియా సమస్యతో బాధపడుతున్న చిన్నారి శస్త్రచికిత్స కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. ధర్మవరం పట్టణంలోని సంజయ్ నగర్ కు చెందిన పిక్కిలి లక్ష్మీనారాయణ, పిక్కిలి రాజేశ్వరి ల 2 సంవత్సరాల కుమారుడు విష్ణు తేజ గత ఒక సంవత్సరం నుండి తలసేమియా సమస్యతో బాధపడుతుండేవాడు. వైద్యుల సలహా మేరకు శస్త్రచికిత్స చేయించాల్సి ఉండగా దానికోసం తగినంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారిని తమ బాబు చికిత్స కోసం సాయం చేయాల్సిందిగా వారు కోరారు. హైదరాబాదులోని అమెరికన్ ఆంకాలజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ చిన్నారి శస్త్రచికిత్స కోసం మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వెంటనే రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. ఈ చెక్కును మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గురువారం ఎన్డీఏ కార్యాలయంలో ఆ చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ చిన్నారి శస్త్ర చికిత్సకు కావాల్సిన సహాయంతో పాటు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించాల్సిందిగా మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఆసుపత్రి వారిని కోరారని, ఆ చిన్నారి శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాల్సిందిగా మంత్రిగారు ఆకాంక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# ముస్లిం కుటుంబాలకు రంజాన్ సరుకులు పంపిణీ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలోని పిఆర్టి స్ట్రీట్ షాదీ మహల్ లో హజ్రత్ టిప్పు సుల్తాన్ టీం ధర్మవరం సభ్యుల ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ 200 మందికి పైగా నిరుపేదల కుటుంబాలకు రంజాన్ నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని హజరత్ టిప్పు సుల్తాన్ టీం సభ్యుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా హజరత్ టిప్పు సుల్తాన్ (రహంతుల్లా ఆలై) ధర్మవరం టీం సభ్యుల ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని కరోనా లాక్డౌన్ సమయంలో దాతల సహకారంతో ఆక్సిజన్ సిలిండర్స్ అందించామని, అదేవిధంగా ప్రతి నెల కొన్ని కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందజేస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో పేద ప్రజలు సంతోషంగా పండగ జరుపుకోవాలని ఉద్దేశంతో సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హజరత్ టిప్పు సుల్తాన్ రహంతుల్లా ఆలై ధర్మవరం టీం సభ్యులతో పాటు ధర్మవరం టౌన్ ముస్లిం మైనారిటీ పెద్దలు, మత గురువులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**– మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు**



ధర్మవరం మేజర్ న్యూస్ : గొట్లూరు గ్రామంలోని ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లు గత నాలుగు రోజులుగా తడి చెత్త ,పొడి చెత్త నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిక్షణలో పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు, గ్రామ స్థాయిలో పని చేసే ఇతర అధికారులు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, సేంద్రీయ ఎరువుల తయారీ, పునర్వినియోగ పరచగల వస్తువుల వర్గీకరణ, వ్యర్థాల నిర్వహణలో శాస్త్రీయ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత, పరిశుభ్రత పెంపు చర్యలు, వ్యర్థాల వర్గీకరణ ముఖ్యమైన అంశాలపై ప్రసంగించారు. ప్రజలు తమ ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనం పొందవచ్చని ఆయన వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం గ్రామ పంచాయతీ, స్థానిక ప్రభుత్వ సంస్థలు, మరియు పర్యావరణ నిపుణుల సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు తమ రోజువారీ వ్యర్థాలను వర్గీకరించి, సమర్థంగా నిర్వహించాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్టా నరసమ్మ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు, గ్రామ స్థాయిలో పని చేసే ఇతర అధికారులు, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, బిజెపి నాయకులు గొట్లూరు అనిల్, కురుము నారాయణ, సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు, కట్టుబడి వెంకటేష్, రాజు, సుబ్బరాయుడు, రామకృష్ణ, తలారి అంజి తదితరులు పాల్గొన్నారు.

# కక్కలపల్లి, రుద్రంపేట పంచాయతీల్లో చలివేంద్రాలు ఏర్పాటు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలంలోని కక్కలపల్లి పంచాయతీ, రుద్రంపేట పంచాయతీలలో క్లస్టర్ పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతూల్లా ఆధ్వర్యంలో చలివేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభం కావడంతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ... పాదచారులు, వాహన దారులు.. ప్రజలు ఇబ్బందులు ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ చలివేంద్రాలలో ప్రతిరోజు సురక్షిత తాగునీటిని అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రంపేట, కక్కలపల్లి పంచాయతీ సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్మికులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.






## రేషన కార్డుల ఈ కేవైసీ గడువుని పొడిగించండి



తలుపుల, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డులో ఉన్న ప్రతి లబ్ధిదారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని నిబంధన పెట్టడం జరిగింది. అయితే ఈ కేవైసీ గడువు ఈనెల 31వ తేదీకి ముగుస్తుంది. గడువు పెంచాలని గురువారం సిపిఐ నాయకులు తహసీల్దార్ రెడ్డి శేఖర్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు చాలామంది ఈ కేవైసీ చేయించుకోవాలని, ఈ కేవైసీ చేయించు కుంటే ప్రభుత్వం సరఫరా చేస్తున్న నిత్యావసర సరుకులు నిలిపి వేస్తా మంటూ ఉన్నారని దీనితో పేద ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. కావున గడువు పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు, సిపిఐ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఎల్వి రమణ, అస్సాం, సిద్దయ్య, అశోక్, హరి కేశవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దారులు ఈ కేవైసీ 29లోపల తప్పనిసరిగా చేయించాలి

### – తహసీల్దార్ లక్ష్మీనరసింహం



అమరాపురం, మేజర్ న్యూస్: మండలంలోని ప్రతి బియ్యం కార్డులలో ఉన్న ప్రతి లబ్ధిదారుడు ఈ నెల 29లోపల తప్పనిసరిగా ఈ కెవైసి చేయించాలని తాసిల్దార్ లక్ష్మీనరసింహం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని 60 ఎఫ్ పి షాపులకు గాను 25335 బియ్యం కార్డులు ఉన్నాయన్నారు. 76714 మందికి గాను ఇప్పటివరకు 69320 మంది లబ్ధిదారులు మాత్రమే ఈ కెవైసి వేలిముద్ర వేయడం జరిగిందన్నారు. ఇంకా 7394 మంది ఈ కెవైసి వేలి ముద్ర వేయాల్సి ఉందన్నారు. కావున ప్రతి ఎఫ్ పి షాపు డీలర్ తమ తమ షాపు పరిధిలోని బియ్యం కార్డులో ఉన్న సభ్యులుతో ఈ కెవైసి చేయించాలన్నారు. కావున ఆయా గ్రామాలలో డీలర్ పరిధిలో ఉన్న రేషన్ లబ్ధిదారులతో అదేవిధంగా ప్రతి రేషన్ డీలర్ లబ్ధిదారులకు ప్రతి నెల ప్రభుత్వం అందించే బియ్యం, చక్కెర, ఇత రాత్ర ఇతర నిత్యావసర సరుకులను ఎటువంటి తేడాలు లేకుండా సంపూర్ణంగా అందించాలన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్ సరఫరా లో ఏవైనా అవకతవకలు జరిగితే అందుకు రేషన్ డీలర్లే బాధ్యులని తహసీల్దార్ లక్ష్మీనరసింహం తెలిపారు.

## చిరంజీవి యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..



గుడిబండ మేజర్ న్యూస్:గుడిబండ మండలం కొంకల్లు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద మడకశిర చిరంజీవి యువత ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 50 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగినది. వీరితోపాటు పిఠాపురానికి చెందిన కొందరు యువకులు కూలీ పనుల నిమిత్తం కర్ణాటక ప్రాంతానికి వచ్చారు ఈ రక్తదాన శిబిరం నిర్వహించిన విషయాన్ని తెలుసుకొని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చిరంజీవి రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. అనంతరం చిరంజీవి యువత మాట్లాడుతూ.. నవంతు సాయంగా మేము ఎప్పుడూ ముందుంటామని తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలు తనిఖీ



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఉప్పార్లపల్లిలో గల ప్రభుత్వ పాఠశాలను ఎంఈఓ నరసింహ మూర్తి గురువారం రోజు ఆకస్మిక తనిఖీ నిర్వహించి పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి అనంతరం విద్యార్థిని విద్యార్థులతో కలిసి వారితో పలు విషయాల గురించి చర్చించి విద్యార్థుల నైపుణ్యాన్ని పరీక్షించారు ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ..ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల విద్యార్థులకు ఎప్పటికప్పుడు త్రాగునీరు అందించేలా సౌకర్యం కల్పించాలని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని ఎంఈఓ తెలిపారు.

## పంచాయితీలో నీటి సమస్య లేకుండా చూడడమే లక్ష్యం : సర్పంచ్



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని ఇంద్ర నగర్ కాలనీ నందు గురువారం బుక్కపట్నం మేజర్ పంచాయతీ సర్పంచ్ కత్తె నాగలక్ష్మి రాజు ఆధ్వర్యంలో పంచాయతీ నిధులు తో ఇటీవల నూతనంగా వేయించిన బోరుబావి కి మోటార్ కు సంబంధించిన మూడు ఫేసుల కరెంటు వైర్ ఎనిమిది పోల్స్ కు కొత్త వైరు లాగడం అదేవిధంగా ఆరు కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ నాగలక్ష్మి రాజు డి ఈ ఆర్డబ్ల్యూఎస్ పంచాయతి సెక్రటరీ సయ్యద్ అలీ , బిల్ కలెక్టర్ వెంకటేష్ లైన్ మాన్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో కన్వర్జెన్స్ సమీక్ష సమావేశం

### – హాజరైన ఏపీ సిఎన్ఎఫ్ అధికారులు, వెలుగు శాఖ అధికారులు., వ్యవసాయ అధికారి తిమ్మప్ప



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని వె లుగు శాఖ కార్యాలయం వద్ద గురువారం రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ సిబ్బంది ,వెలుగు సిబ్బంది, అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో కలిసి కన్వర్జెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డివిజన్ ఇంచార్జ్ రమేశ్, కమ్యూనికేషన్ టీమ్ సభ్యులు కీర్తన, మల్లీశ్వరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు నుండి మోడల్ మండల్ స్ట్రాటజీ మరియు ఎంటర్ప్రైజెస్ ప్రాజెక్ట్ మేనేజర్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సురేష్ , మండల వ్యవసాయ శాఖ అధికారి తిమ్మప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు రసాయనిక వ్యవసాయం వల్ల కలిగే దుష్ప్రభావాలను వారు వివరించారు. రసాయనిక ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల నేల యొక్క జీవ వైవిధ్యం తగ్గిపోవడం, మట్టిలో సూక్ష్మజీవులు నశించడం, పోషకాల నిల్వలు తగ్గిపోవడం, అదేవిధంగా పంటల ఎదుగుదల బలహీనపడటం వంటి సమస్యలు వస్తున్నాయన్నారు. ఈ విధమైన వ్యవసాయ విధానాలు మన ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపిస్తున్నాయన్నారు .ఈ సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం రైతులు ప్రకృతి వ్యవసాయంలో పంటలు పండించడం ద్వారా మెరుగైన ఆరోగ్యం, అధిక ఆదాయం పొందవచ్చునని వారు సిబ్బందికి వివరించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా వెజిటబుల్ స్టాల్స్ ,సర్టిఫికేషన్ గురించి ,ఆన్లైన్ మార్కెటింగ్ ఎలా చేయాలి , కేపీపీ , పిఎండిఎస్, అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ మోడల్ పై రైతులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, డివిజన్ ఇంచార్జి రమేష్,మేనేజర్ కిరణ్ కుమార్, సురేష్, కమ్యూనికేషన్ టీం సభ్యులు కీర్తన, మల్లేశ్వరి, వెలుగు శాఖ అధికారులు, సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వర్మీ కంపోస్ట్ కొనుగోలు

### – ఆదర్శంగా నిలి చిన ఈఓఆర్డి శకుంతల



నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రం లోని చెత్త సంపద కేంద్రంలో తయారు చేయబడిన వర్మీ కంపోస్టును ఈవో ఆర్ డి శకుంతల 10 కేజీలు కొనుగోలు చేశారు. కేజీ 15 రూపా యలతో మొత్తం 150 రూపాయలు చెల్లించి. కార్యదర్శి నరేష్, సర్పంచ్ పంచరత్నమ్మ చేతులు మీదుగా వర్మి కంపోస్ట్ ను అందుకున్నారు. ప్రతి రోజు వీధుల్లో పారిశుద్ధ్య కార్మికుల ద్వారా సేకరించిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో ప్రకృతి పరంగా తయారు కాబడిన వర్మీ కంపోస్ట్ పలు రకాలుగా అవసరం పడుతుం దన్నారు. మనకు స్థానికంగా లభించే వర్మీ కంపోస్ట్ ను కొనుగోలు చేసి పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని ఈవోఆర్డీ శకుంతల తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### – జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండలములోని చెన్నంపల్లి గ్రామములో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలములో ఇప్పటి వరకు 28% రిజిస్ట్రేషన్ జరిగిందని 7 రెవెన్యూ గ్రామములలో అనగా పొడార్లు, గోవిందంపల్లి, చెదుళ్ల, బోడిగానిదొడ్డి, సిద్దంపేట, చెన్నరాయినిపల్లి, రెడ్డిపల్లి ప్రక్రియ వేగవంతం గా జరుగుతొందని మిగిలిన గ్రామములలో సాంకేతిక సమస్య లు పరిష్కారం అయిన వెంటనే వేగవంతం చేస్తామని ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన సహాయకురాలు నవ్య, అమర్ నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## పోషణ్ భీ..పడాయి భీ పై శిక్షణ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ప్రవేశపె ట్టిన పోషణ్ భీ, పడాయి భీ కార్య క్రమంపై అంగన్వాడీ కార్యకర్తలకు సిడిపిఓ రాధిక సూపర్వైజర్లు నరసమ్మ, మౌలాభి, లక్ష్మి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. "పోషణతో పాటు విద్య. మిషన్ సాక్షం అంగన్వాడీ మరియు పోషన్ 2.0 కింద ప్రారంభ బాల్య సంరక్షణ , విద్య కార్యక్రమం. 6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరి సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పోషణ్ భీ పడాయి భీ అనేది పిల్లలకు సమగ్రమైన, నాణ్యమైన ప్రారంభ ప్రేరణ, పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సహించడం, అభివృద్ధికి తగిన బోధనా పద్ధతులను ఉపయోగించడం, ప్రాథమిక విద్యతో పాటు చిన్ననాటి ఆరోగ్యం, పోషకాహార సేవలతో సంబంధాలను నొక్కి చెప్పడంపై దృష్టి పెడుతుంది. కార్యక్రమం అంగ న్వాడి సేవికలకు ప్రాథమిక ఉపాధ్యాయ బోధనా మాధ్యమంగా మాతృభాషను అందిస్తుందని తెలియజేశారు.

## విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరి

### – మండల వ్యవ సాయ అధికారిని భారతి

నల్లచెరువు, మేజర్ న్యూస్ :ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన విశిష్ట గుర్తింపు సంఖ్యను రైతులందరూ నమో దు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని భారతి తెలిపారు. మండల పరిధిలోని అల్లుగుండు సచివాలయ పరిధిలో గురువారం రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను రైతులు పొందాలంటే ఈ నమోదు తప్పనిసరిని. మండల వ్యాప్తంగా ప్రధానమంత్రి కిసాన్ పథకంలో 6922 మంది రైతులు ఉండ గా ఇప్పటివరకు 56 19 మంది విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకున్నా రని మిగిలిన 1303 మంది రైతన్నలు తమ గ్రామాల్లో గల రైతు సేవ కేంద్రంలో తమ వ్యవసాయ సిబ్బందిని కలిసి నమోదు చేసు కోవాలన్నారు. ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య తో పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట ఇన్సూరెన్స్ లతోపాటు ప్రభు త్వాలు రైతన్నలకు అందించే లబ్ధిని పొందేందుకు అర్హులని, ఈ నమోదును సద్వినియోగం చేసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# కోరం లేక రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక నేటికీ వాయిదా

**-ఎంపీపీ గెలుపు వెనక ఒక్క ఎంపీటీసీనే కీలకం - గెలుపు కోసం టిడిపి వైసిపిలు ఎత్తుకు పై ఎత్తులు -ఎంపీపీ పీఠం టిడిపి వసమైనట్లేనా?**

**ధర్మవరం, మేజర్ న్యూస్:** రామగిరి ఎంపీపీ ఉపఎన్నిక కోరం లేక ఒకరోజు వాయిదా పడింది. దీంతో గురువారం జరగాల్సిన ఎంపీపీ ఉప ఎన్నిక శుక్రవారం జరగనుంది. మండలంలో పదిమంది ఎంపీటీసీలు ఉండగా రామగిరి ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీగా పదవి చేపడుతున్న మీనిగ నాగమ్మ అనారోగ్యంతో ఏడాది క్రితం మృతి చెందింది. ఎంపీపీ ఎన్నిక అనివార్యమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం ఎన్నికకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మండల వ్యాప్తంగా ప్రస్తుతం 9 మంది ఎంపీటీసీలు ఉండగా కేవలం ముగ్గురు ఎంపీటీసీలు మాత్రమే హాజరు కాగా మిగిలిన 6 మంది గైరాజరయ్యారు. దీంతో కోరం లేక అధికారులు శుక్రవారం నాటికి వాయిదా వేశారు. శుక్రవారం కూడా కోరం ఉంటుందా లేదా అన్నది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం వైసీపీ కి ఐదు మంది ఎంపీటీసీలు ఉండగా తెలుగుదేశం పార్టీకి నలుగురు మద్దతు పలికినట్లు విశ్వసినీయ సమాచారం. వైసీపీలో ఉన్న ఐదు మందిలో ఒకరిని తన వైపుకు తిప్పుకునేందుకు తెలుగుదేశం పార్టీ తనదైన శైలిలో ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఉన్న ఐదు మంది ఎంపీటీసీల్లో ఏ ఒక్కరిని చేజారి పోకుండా వైసీపీ కూడా గట్టి ప్రయత్నాలు చేస్తోంది. తెలుగుదేశం పార్టీకి పేరూరు



ఒకటి రెండు ఎంపీటీసీలు కర్రన్న, భారతీ నసన కోట ఎంపీటీసీ శ్రీనివాసులు మాదాపురం ఎంపీటీసీ సంపత్ కుమార్ లు మద్దతు పలుకుతున్నట్లు సమాచారం. ఇప్పటికే వీరు టిడిపితో జతకట్టినట్లు వైసిపి వర్గాలే పేర్కొంటున్నాయి. మిగిలిన ఐదు మంది ఎంపీటీసీల్లో ఎలాగైనా సరే ఒకరిని తమ వైపుకు లాక్కుంటే ఎంపీపీ స్థానాన్ని సునాయిసంగా దక్కించుకోవచ్చు అన్న ఆలోచనలో టిడిపి వర్గాలు ఉన్నాయి. తమ అధికారాన్ని ఉపయోగించి ఒక ఎంపీటీసీని తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నించి అందుకు అనుగుణంగా సఫలమైనట్లు తెలుస్తోంది. ఇది పసిగట్టిన వైసిపి నాయకులు తమకు అనుమానం ఉన్న వైసిపి ఎంపీటీసీలను చేజారి పోకుండా రహస్య ప్రాంతంలో ఉంచినట్లు తెలుస్తోంది. అయితే వైసిపి నాయకులు తమ ఎంపీటీసీలను రహస్య ప్రాంతంలో ఉంచినా ఓటు మాత్రం టిడిపికి వేస్తారు అన్న ధైర్యంతో టిడిపి వర్గాలు ఉన్నాయి. కాగా శుక్రవారం కూడా ఉప ఎన్నిక జరుగుతుందా లేదా మరోసారి వాయిదా పడే అవకాశం ఉందా అన్నది కూడా తేలాల్సి ఉంది.

## టిడిపికే ఎంపీపీ పదవి దక్కేనా?

రామగిరి ఎంపీపీ పదవి తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడానికి అని ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సొంత మండలం రామగిరి కావడంతో ఎలాగైనా ఎంపీపీ పదవి చేజిక్కించుకొని తమ సత్తా ఏమిటో చాటాలని ఇప్పటికే అన్ని ప్రయత్నాలు చేసినట్లు విశ్వసినీయ సమాచారం. ఇందుకు అనుగుణంగా కొందరు ఎంపీటీసీలను తమ వైపుకు తిప్పుకోవడంలో సక్సెస్ అయినట్లు మండల వ్యాప్తంగా ప్రజల నుంచి వినిపిస్తోంది. అయితే ఎలాగైనా తిరిగి ఎంపీపీ స్థానాన్ని దక్కించుకోవడానికి వైసిపి కూడా తమ వంతు ప్రయత్నాలు కొనసాగిస్తుంది. ఒకవేళ ఎంపీపీ పదవి టిడిపి కి దగ్గితే ఆ క్రెడిట్ అంతా పరిటాల కుటుంబానిదే. టిడిపి తరఫున ఏ ఒక్క ఎంపీటీసీ గెలవకపోయినా ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకుంటే మాత్రం ఆ గెలుపు ప్రత్యేకతను సంతరించుకుంటుందనడం లో ఎటువంటి అతిశయోక్తి లేదు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


# పోగొట్టుకున్న నగదును అందించి నిజాయితీని చాటుకున్న యువకుడు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తనకు దొరికిన 2 లక్షల నగదును పోలీస్ స్టేషన్ లో పోగొట్టుకున్న వ్యక్తికి అందించి నిజాయితీని ఆ యువకుడు చాటుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం నగరంలోని ఐసిఐసిఐ బ్యాంక్ వద్ద తలుపులకు చెందిన మేఘనాథ్ రెడ్డి తన రెండు లక్షల రూపాయలను గురువారం మధ్యాహ్నం పోగొట్టుకున్నాడు. స్థానిక ఐసిఐసిఐ బ్యాంకులో డిపాజిట్ చేసేందుకు వచ్చాడు అయితే తన అజాగ్రత్త కారణంగా డబ్బులు కిందికి పడిపోయాయి దానిని



గమనించకుండా వెళ్లిపోయాడు. అక్కడే ఉన్న కే మురళీధర్ అనే వ్యక్తి బ్యాగులో ఉన్న నగదును గమనించాడు. ఇతరుల సొమ్ము కావడంతో వారికి అందజేయడం తన బాధ్యతగా భావించాడు. దీంతో నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ కు వాటిని అందించాడు. అనంతరం తలుపులకు చెందిన మేఘనాథ్ రెడ్డి తన నగదు పోగొట్టుకున్న విషయాన్ని పోలీసులకు తెలపడంతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి పోలీస్ స్టేషన్ కు తెచ్చి ఇచ్చిన యువకుడి చేతులమీదుగా బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆ యువకుడిని సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. ఇలా నిజాయితీ చాటుకోవడం చాలా గర్వకారణం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లింగప్ప పాల్గొన్నారు


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి


# 29న టిడిపి ఆవిర్భావ వేడుకలు

## జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా హిందూపురం పార్ల మెంట్ పరిధిలోని ధర్మవరం, రాప్తాడు, పెనుకొండ, హిందూపురం, కదిరి, మడకశిర, పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు, మంత్రులు, ఎంపీ, నియోజకవర్గ ఇంచార్జ్ లు తెలుగుదేశం పార్టీ వివిధ పదవులలో పోలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర కమిటీ నుండి గ్రామ కమిటీ, మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ ఉన్న నాయకులు, నామినేటెడ్ పదవులు పొందినవారు. ఈ నెల 29 న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మన జిల్లాలోని ప్రతి నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రం మరియు ప్రతి గ్రామం, వార్డ్ లలో ఖచ్చితంగా పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం తెలుగు కుటుంబం ప్రతిజ్ఞ చేయ్యాలని నాయకులు వారి యొక్క ఇంటిపై పార్టీ జెండాను కట్టుకుని వీడియో వాట్సాప్ చేయడంతో పాటుగా మీ యొక్క సోషల్ మీడియా అకౌంట్స్ లో పోస్ట్ చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట వడ్డే అంజినప్ప ఒక ప్రకటనలో కోరారు.

# ముస్లిం కుటుంబాలకు ఉచితంగా రంజాన్ కిట్ పంపిణీ

గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల జమియత్ ఉలమా ఎ హింద్ కమిటీ ఆధ్వర్యంలో గోరంట్ల మండలంలోని కులమతాలకు అతీతంగా 800 నిరుపేద కుటుంబాలకు ఉచితంగా రంజాన్ రేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గోరంట్ల జమియత్ ఉలమా ఎ హింద్ కమిటీ ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జమియత్ ఉలేమా హింద్ 100 సంవత్సరాల పైన చరిత్ర కలిగిన కమిటీ, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు గోరంట్ల జమియత్ ఉలమా శాఖ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్, చిన్న పిల్లలకు ఒడుగులు (ఖత్నా) పేద ఆడపిల్లలకు పెళ్ళికి ఆర్థిక సహాయం, గర్భిణి స్త్రీలకు అవసరాల నిమిత్తం మందులు మరియు ఇతర వస్తువులు ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పవిత్ర రంజాన్ మాసంలో కులమతాలకు అతీతంగా 800 నిరుపేద కుటుంబాలకు 800 రూపాయల విలువ గల రంజాన్ రేషన్ కిట్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కిట్ లో 5 కేజీల సన్న బియ్యం, 1లీటర్ నూనే ప్యాకెట్, 1కేజి గోధుమ పిండి, 1కేజి చక్కెర, 1కేజి సేమియాలు, 1/2 కేజీ పప్పు, మసాలా దినుసులు ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ రంజాన్ పండుగకు కావలసిన నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన జమియత్ ఉలమా గోరంట్ల కమిటీ ఇలాగే మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల జమియత్ ఉలమా కమిటీ అధ్యక్షులు మౌలానా షఫివుల్లా, మౌలానా ముజీబ్ రహ్మాన్, అబ్దుల్లా మౌలానా, మౌలానా ముజీబుల్లా, మౌలానా అతావుల్లా, మౌలానా జావీద్, మౌలానా షానవాజ్, ముఫ్తి అబుఫైజ్, కలీముల్లా, మునాఫ్, హారున్, ముస్తఫా, ముఖ్తియార్, ఆరిఫ్, అజ్మతుల్లా, ఇసహాక్, బాబా, ఇనాయతుల్లా కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# ఫ్యాప్టో డిప్యూటి సెక్రెటరీ జనరల్‌గా నీలూరు రమణా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

**అనంతపురం మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ భవనము నందు 26 -3-2025 న జరిగిన ఫ్యాప్టో సమావేశం లో ఎన్నికల పరిశీలకులు గా వచ్చిన రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు శ్రీ హృదయ రాజు గారు ఎస్ టి యు సంఘము నుండి జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి గారి ని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు ప్రతిపాదించగా ఎన్నికల పరిశీలకులు నీలూరు రమణా రెడ్డి గారి ని ఫ్యాప్టో డిప్యూటి సెక్రెటరీ జనరల్ గా ఎన్నికైనట్లు ప్రకటించడం జరిగినది. గత రెండు సంవత్సరాలుగా ఫ్యాప్టో డిప్యూటి సెక్రెటరీ జనరల్ గా పని చేస్తున్న రమణా రెడ్డి గారి ని మరొక సారి రెండవ పర్యాయంగా డిప్యూటి సెక్రెటరీ జనరల్ గా ఎన్నిక చేయడం పట్ల జిల్లా సంఘం హర్షం వ్యక్తం చేసి రమణా రెడ్డి గారి కి శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగినది. తన ఎన్నికకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు గారికి రాష్ట్ర ,జిల్లా, మండల ఎస్ టి యు నాయకులకు రమణా రెడ్డి గారు కృతజ్ఞతలు తెలుపుతూ తన పట్ల ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటా నని నిత్యము ఉద్యోగ,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం లో ఫ్యాప్టో చైర్మన్,సెక్రెటరీ జనరల్, తోటి కార్యవర్గ సభ్యుల తో కలిసి ఎ ల్ల వేళలా



సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియచేయడం జరిగినది. అలాగే దీర్ఘ కాలంగా అనంతపురము జిల్లా లో కోర్టు కేసులతో ఆగిపోయిన ఇంగ్లీష్ పదోన్నతుల కోసం మొదట ప్రాధాన్యతగా కృషి చేస్తానని తెలియచేయడం జరిగినది.

## అంతర్జాతీయ స్థాయిలో

# వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ఎన్.ఆర్.ఐ హృదయాల్లో నిలిపేందుకు కృషి చేస్తా

### ఎన్ఆర్. ఐ విభాగ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్.ఆర్.ఐ హృదయాల్లో నిలిపేందుకు కృషి చేస్తానని ఎన్.ఆర్.ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఎన్.ఆర్.ఐ విభాగ కోఆర్డినేటర్ గా తనను నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన నిర్వర్తించే ప్రధాన లక్ష్యాల పట్ల ప్రెస్ నోట్ ను విడుదల చేశారు.పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి తనకు అప్పగించిన బాధ్యత ఎంతో గౌరవంగా, పెద్ద బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్ .ఆర్.ఐ వైఎస్ఆర్సిపి అభిమానులందరిని ఒకే వేదిక పైకి తీసుకొచ్చే అవకాశం తనకు దక్కిందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పాలనకు అంతర్జాతీయంగా గొప్ప మద్దతు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందేన్నారు. ఇప్పుడు ఆ మద్దతును మరింత సమర్థవంతంగా సమన్వయం చేయడం ఎన్. ఆర్. ఐ లతో పార్టీకి సుస్థిరమైన సంబంధాన్ని ఏర్పరచడం ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.విదేశాల్లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో చక్కటి సమన్వయం కల్పించడం, డిజిటల్



ప్రచారం కార్యక్రమాల ద్వారా పార్టీ అభిప్రాయాన్ని గ్లోబల్ డైస్పోరా వరకు తీసుకెళ్లడం, ప్రతి దేశంలో నమ్మకమైన ఎన్ఆర్ఐ చాప్టర్లు ఏర్పాటు చేసి కార్యకర్తలకు స్పష్టమైన మార్గ నిర్దేశనం కల్పించడం, పార్టీ పాలనలో అమలు చేసిన జనహితమైన సంక్షేమ పథకాలపై ఎన్.ఆర్.ఐ.ల నుంచి అభిప్రాయాలను సూచనలను సేకరించడం, జాతీయ అంతర్జాతీయ వేదికలపై వైయస్సార్సీపీ నాయకత్వాన్ని ప్రతిబింబించేలా ఎన్.ఆర్.ఐ లను భాగస్వాములుగా మారుస్తూ వ్యవస్థీకృతంగా ముందుకు తీసుకెళ్లడం వంటి ప్రధాన లక్ష్యాలుగా తన బాధ్యత సాగుతుందన్నారు.బాధ్యతలు న్యాయంగా నిబద్ధతతో నిర్వర్తిస్తూ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రపంచవ్యాప్తం గా ఎన్.ఆర్.ఐ ల హృదయాల్లో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి అభిమాని ఈ ప్రయాణంలో నాకు తోడుగా ఉండాలని ఆశిస్తున్నానని ఆలూరు సాంబ శివారెడ్డి తెలిపారు.

## పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తాం

### - వైఎస్సార్సీపీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శిగా నియామకమైన పొరాకు శివ - ఎస్సీ సెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బీటీపీ గోవిందు





**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేసి, వచ్చే ఎన్నికల్లో వైస్సార్సీపీని విజయపథంలో నడపడానికి పాటుపడతామని వైఎస్సార్సీపీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమైన పొరాళు శివకుమార్, ఎస్సీసెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియామకమైన బీటీపీ (బసాపురం) గోవిందు తెలిపారు. వైఎస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అధిష్టానం గురువారం ప్రకటన విడుదల చేసినట్లు వారు తెలిపారు. నమ్మకం ఉంచి పదవులు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీ పైప్ లైన్ ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు



**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలానికి చెందిన నరసాపురం గ్రామంలోని త్రాగునీటి పైప్ లైన్ గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం ధ్వంసం చేశారు. బుధవారం అక్కడికి వెళ్లి సర్పంచ్ రామచంద్ర గ్రామస్తులు వచ్చి చూసేసరికి పైప్ లైన్ పగిలిపోవడంతో నీటి సమస్య ఏర్పడింది గుంత తవ్వి మరి ఆకతాయిలు ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. గతంలో కూడా ఇదేవిధంగా 8సార్లు ధ్వంసం చేశారని అని తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన కొంతమంది ఇలా చేస్తున్నారు అని గ్రామస్తులు తెలిపారు. ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా సర్పంచ్ రామచంద్ర నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేశారు.



## అట్టహాసంగా రాంచరణ్ జన్మదిన వేడుకలు...

### రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్న అభిమానులు...

### శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు భవాని రవికుమార్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** గత నాలుగు రోజులుగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరుగుతున్నాయి. ఆయన పుట్టినరోజులు పురస్కరించుకొని గురువారం అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు స్వామి నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు భవాని రవికుమార్ సూచనల మేరకు రామ్ చరణ్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక బాలాజీ రెసిడెన్సి లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భవాని రవికుమార్ రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 70 మంది మెగా అభిమానులు రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ చిరంజీవి అభిమానులు చలపతి, చంద్రమౌళి, సురేష్, షామీర్, శేషాద్రి, గిరి, రామాంజి, వంశి, చరణ్ కిషోర్ వెంకీ సంపత్ వరుణ్ అంబేద్కర్ నగర్ నాగేంద్ర, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు ఏప్రిల్ 13న పరీక్ష

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025- 26 సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ పదమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి కే జయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ సంవత్సర విద్యార్థులకు మొదట ఏప్రిల్ 6వ తేదీ పరీక్ష నిర్వహించాల్సి ఉండగా, పరీక్ష తేదీని 13వ తేదీకి మార్చడం జరిగిందని, ఈ మార్పును జిల్లాలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గమనించి పరీక్ష కు హాజరుకావాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్ పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందు చేరుకోవాలని తెలిపారు. హాల్ టికెట్ లో విద్యార్థులు ఫోటో తప్పుగా ప్రింటు కాబట్టే విద్యార్థులు ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు, లేదా ఆధార్ కార్డుతో ప్రవేశ పరీక్షకు హాజరు కావచ్చునని జిల్లా కన్వీనర్ జయలక్ష్మి తెలియజేశారు.

## రాజకీయ సంధిగ్ధంలో రెడ్లు...

### ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్రం లో ప్రస్తుతం రెడ్డి సామాజిక వర్గం తీవ్ర రాజకీయ సంక్షోభం లో ఉంటూ రాజకీయ నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితి లో ఉందని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జి కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో వై ఎస్సార్ సీపీ అధికారం లో ఉన్నప్పుడు తమకు న్యాయం చేయకపోగా సామజిక న్యాయం పేరుతో అన్ని రంగాలలో విస్మరించ్చిందని, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి నప్పటి నుండి రెడ్లను మరింత అణచి వేస్తూ, తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ వివక్షత చూపిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం రెడ్లకు దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి లాంటి నమ్మకం, ఆదరణ చూపించే నాయకుడు లేకపోవడం దురదృష్టకరమని, ఈ నేపథ్యంలో రెడ్డి సామజిక వర్గం తీవ్ర రాజకీయ సంధిగ్ధం లో ఉందని ఆయన తెలిపారు.రెడ్లను దూరం చేసుకున్నందుకే తాను దారుణంగా ఓటమి చెందానని వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రహించి సానుకూలంగా ఉన్నా కోటరీ మాత్రం ఆహా, ఓహో అంటూ రెడ్ల ను మభ్య పెడుతున్నారని కరుణాకర్ రెడ్డి తెలిపారు. రెడ్లను టీడీపీ అణచి వేస్తె చచ్చినట్లు రెడ్డి సామాజిక వర్గం మళ్ళీ వై ఎస్ ఆర్ సీపీ కి దగ్గర అవుతారనే భ్రమ లో పార్టీ నాయకులు ఉన్నారే కానీ, దూరం అయిన రెడ్లను తిరిగి వైసీపీ వైపు ఆకర్షించేందుకు తగిన ప్రణాళికలు లేకపోవడం శోచనీయం అని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికల్లో అత్యధిక శాతం రెడ్లు టీడీపీ కి ఓటు వేసినా పదవులు, పోస్టింగులు ఇవ్వకుండా వివక్ష చూపించడం తో ప్రస్తుతం రెంటికి చెడ్డ రేవడిలా రెడ్ల పరిస్థితి తయారైందని ఆయన పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి దగ్గర కోటరీ ఉన్నంత వరకు రెడ్లు వైసీపీ కి దగ్గరయ్యే పరిస్థితులు కనుచూపు మేరలో కూడా కనిపించడం లేదని, రెడ్డి సామాజిక వర్గాన్ని దగ్గర చేసుకునేందుకు రాబోవు రోజుల్లో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ లు కూడా ముమ్మర ప్రయత్నాలు చేయవచ్చునని కరుణాకర్ రెడ్డి జోష్యం చెప్పారు. రాజకీయాలు నమ్ముకుని ఆర్థికంగా నష్టపోవడం తప్ప తమకు ఒరిగేది ఏమి లేదనే భావన క్రమేపీ రెడ్లలో బలపడుతుందని, రాజకీయాలకు దూరంగా ఉండి వ్యాపారాలపై దృష్టి సారించడం బెటరని అభిప్రాయం లో రెడ్లు ఉన్నారని ఆయన చెప్పారు.

## విద్యార్థులకు ఫోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం.



**మడకశిర మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గుండు మల గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో గురువారం ట్రైనీ డిఎస్పి ఉదయపావని, జడ్జి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో మహిళలపై అనేక దాడులు జరుగుతున్నాయని, దాడుల పట్ల మహిళలు విద్యార్థిని లు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. అదేవిధంగా ఫోక్సో చట్టాలపై వారు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ ఉదయపావని, జడ్జి అశోక్ కుమార్,, న్యాయవాది గోపీనాథ్ , పట్టణ సీఐ నగేష్ బాబు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. .

## మనస్థాపంతో విద్యార్థి ఆత్మహత్యా యత్నం



**హిందూపురం మేజర్ న్యూస్** లేపాక్షి మండల పరిధిలోని పి. సడ్లపల్లి గ్రామం ఎస్సీ కాలనీ లో అంజినమ్మ మూడవ కుమారుడు బాబు (14 ) గురువారం మధ్యాహ్నం ఒంటిమీద పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోపదవ తరగతి చదువుతున్న బాబు పబ్లిక్ పరీక్షలు లేపాక్షి ఎంజెపి గురుకుల పాఠశాల సెంటర్లో పరీక్షలు రాస్తున్నాడు. అయితే సరిగ్గా చదవకపోవడంతో పరీక్షలు సరిగ్గా రాయలేక పోతున్నానని పరీక్షల్లో ఎక్కడ ఫెయిల్ అవుతానని మనస్థాపానికి గురై బాబు ఇంటి సమీపంలోనే పొలాల వద్దకు వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని ఆత్మ హత్యా యత్నానికి పాల్పడ్డాడని గ్రామస్తులు తెలిపారు. వెంటనే స్థానికులు గమనించి మంటలు ఆర్పి హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ డాక్టర్లు చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం కు తరలించారు.

## ప్రభుత్వ ఇఫ్తార్‌ను బహిష్కరిస్తున్నాం

**– మొఘల్ సైఫుల్లా బేగ్ వైస్సార్సీపీ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు నిరసనగా ఈ నెల 28వ తేదీ అనంతపురం పట్టణం లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందును వైస్సార్ సీపీ బహిష్కరి స్తున్నట్లు జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు మొఘల్ సైఫుల్లా బేగ్ ప్రకటించారు. కూటమి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాల ఇఫ్తార్‌లను మైనార్టీలు బహిష్కరిం చాలని ఆయన సూచించారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 28న అనంతపురం పట్టణం ఇచ్చే ఇఫ్తార్ ను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి ముస్లింలపై ప్రేమ చూపిస్తూ, మరోపక్క బీజేపీ ప్రవేశపెట్టిన ముస్లిం నల్ల చట్టాలకు జైకొట్టడం సమర్థనీయం కాదన్నారు. సీఎం చంద్రబాబు వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం కాకుండా తిరస్కరించాలని, రాష్ట్ర శాసనసభలో బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ ఆస్తులను అంబానీలకు కట్టబెట్టేందుకు కేంద్రం కుట్ర పన్నిందని ఆయన ఆరోపించారు.

## ఈ కేవైసీ గడువు పెంచాలి

**– ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు**



ధర్మవరం మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డ్ దారులకు సంబంధించి ఈకేవైసీ గడువు ఈనెల 31వతేదీ వరకు విధించిన గడువును మరింత పెంచాలని సీపీఎం, సీఐటీయూ నాయకులు ఆర్డీఓమహేశకు గురువారం విన్నవించారు. ఈ మేరకు సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్. ఏచ్ బాషా సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ తదితరులు కలిసి ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈకేవైసీ గడువు 31వతేదీ ప్రకటించడం వల్ల చాలా మంది వృద్దులు,పిల్లలకు ఈకేవైసీ పనిచేయకపోవడంతో వారు ఇబ్బందులకు గురిఅవుతున్నారన్నారు. అదేవిధంగా దూరప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయని ప్రభుత్వం ప్రకటించిన తేదీ లోపు రావడానికి అవకాశం లేకపోవడంతో వారు ఈ కేవైసీ చేయించుకోలేకపోతున్నారని ఆర్డీవోకు విన్నవించారు. ప్రభుత్వం విద్యార్థుల కు ప్రభుత్వం ఇచ్చే సెలవుల వరకు పొడిగించాలని, అదేవిధంగా ఈ కేవైసీ తీసుకోవడానికి ప్రతి స్టోర్ డీలర్ లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లాలని ఆ విధంగా లబ్ధిదారులందరికీ ఈ కేవైసీ చేయించాలని ఆర్డీవోకు విన్నవించారు. వినతి పత్రం అందించిన వారిలో సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతి, సిఐటియు మండల కో కన్వీనర్లు ఎల్. ఆదినారాయణ, అయూబ్ ఖాన్, హైదర్ వలీ, హరి పాల్గొన్నారు.

## ద్విచక్రం వాహనం అదుపుతప్పి గొర్రెల వ్యాపారి దుర్మరణం

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓ గొర్రెల వ్యాపారి ద్విచక్ర వాహనం అతివేగంతో అదుపుతప్పి దుర్మరణం పాలైన ఘటన మండలంలోని జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మండలంలోని ఓబులాపురం సమీపాన జాతియ రహదారిపై కర్ణాటక రాష్ట్రం అలుకుంది గ్రామానికి చెందిన గొర్రెల వ్యాపారి ఎర్రి స్వామి, బసవ, ద్విచక్ర వాహనంపై హీరేహాల్ వైపు నుండి అలకుంది గ్రామం వైపు వెళుతున్న ఎన్ హెచ్ 150ఎ రోడ్ పై నుండి అతివేగంతో అదుపుతప్పి రోడ్డుపై నుండి బ్రిడ్జి ప్రక్కన గల సుమారు 10 అడుగుల పైనుండి బ్రిడ్జి కిందకు పడిపోవడంతో తీవ్ర రక్తస్రావంతో గొర్రెల వ్యాపారి ఎర్రి స్వామి అక్కడికక్కడే మృతి చెందగా, బసవ అనే వ్యక్తికి గాయాలు కాగా బళ్లారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు ఎర్రి స్వామి(36), గాయాల పాలైన బసవ ఇరువురు కర్ణాటక రాష్ట్రంలోని అలుకుందు గ్రామానికి చెందినవారుగా గుర్తించారు. ఘటన స్థలాన్ని ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. పోలీసులు నగేష్, నాగరాజు పాల్గొన్నారు.



## కార్మికుల ఆరోగ్యాలు మాకు ముఖ్యమే – సర్పంచ్

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మేజర్ పంచాయితీ కార్యాలయంలో గురువారం కార్మికులకు కొత్త బట్టలు అందజేసారు సర్పంచ్ గంగాదేవీ నరసింహమూర్తి. అదే విధంగా పారిశుధ్య కార్మికులకు నూనే, సబ్బులు తదితర వస్తువులు అందిస్తూ, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడూతు ఉగాది పండుగను పురస్కరించుకుని పారిశుధ్య కార్మికులకు నూతన బట్టలు అందజేయడం జరిగిందని, వారు ఎంత బాగుంటే సమాజం, మనం అంత బాగుంటామని, ఏ పండగైన సరే ముందు పారిశుధ్య కార్మికులు ఆనందంగ ఆ పండుగలు జరూపుకోవాలని, వీరు మా కుటుంబ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామాంజినేయులు, పంచాయితీ సిబ్బంది పాల్గోన్నారు.



## ఉపాధి పనులను పరిశీలించిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం నార్పల గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి కేశవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతూ 2005 లో అప్పటి యూపీఏ కేంద్ర ప్రభుత్వం వామపక్ష పార్టీల సహకారంతో వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు దీర్ఘకాలిక ఆందోళన, పోరాటాల ఫలితంగా గ్రామీణ పేద కష్టజీవులు పనులు లేక వలసలు నివారించేందుకు సంవత్సరంలో 100 రోజులు పనులు గ్యారంటీ కల్పించే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేయబడిందని తెలిపారు. చట్టంలోని పొందుపరిచిన విధంగా ఉపాధి కూలీలకు మెడికల్ కిట్లు, త్రాగునీరు,ఓ ఆర్ యస్ పాకెట్స్ అందివ్వాలని డిమాండ్ చేశారు.నీడ కోసం టెంట్లు ఎర్పాటు చేసి పనిముట్లు అందజేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీలో పని చేసే క్షేత్రస్థాయి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.వేసవిలో మార్చి,ఏప్రిల్,మే నెలలో ఉపాధి హామీ కూలీలకు, చేసిన కూలికి అదనంగా, 30శాతం సమ్మర్ అలవెన్స్ తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ఉపాధి హామీ కూలీలు పనిచేసిన 15 రోజుల్లో కూలీ చెల్లించాలన్నారు. ఉపాధి హామీ పనులలో ప్రమాదవశాత్తు మృతి చెందితే 10 లక్షలు, తీవ్రంగా గాయపడితే లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ పెద్దయ్య, గిరిజన సమైక్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, నార్పల సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్, చాపల రామాంజనేయులు, సుధాకర్, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పుస్తకం ఆవిష్కరణ

**– అదనపు ఎస్పీకి ఇటుకలపల్లి ఎస్సై పై ఫిర్యాదు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : – దివ్యాంగుల హక్కుల చట్టం 2016 తెలుగు అనువాదం పుస్తకాన్ని అదనపు జిల్లా ఎస్పీ డివి రమణమూర్తి, అర్బన్ డిఎస్పి వి శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, అనంతపురం జిల్లా శాఖ, ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ఎస్పీ ఆఫీసు నందు అనంత దివ్యా%శీ%గుల హక్కుల చట్టం 2016 తెలుగు అనువాద పుస్తకాన్ని అదనపు ఎస్పీ అర్బన్ డి.ఎస్పీ కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికి కూడా అనేకచోట్ల దివ్యాంగుల పైన దాడులు దౌర్జన్యాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. త్వరలో ఎస్పీ సార్ ఆధ్వర్యంలో 2016 హక్కుల చట్టం పై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సార్ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. దీనిలో ఇటుకుల పల్లి ఎస్సై విజయ్ కుమార్ స్టేషన్లో దివ్యాంగ బాధితులపైన అతను ప్రవరిస్తున్న తీరు, నిర్లక్ష్యాన్ని చెప్పి తగు చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. వెంటనే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే కూడేరు సిఐ రాజు పైన , కళ్యాణదుర్గం సీఐ పైన కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఇంకొకసారి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు షఫీ, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్ఫున్నిసా, అనంతపురం కార్యదర్శి లక్ష్మీదేవి, లీగల్ అడ్వైజర్ జన్నే ఆనంద్ మరియు రసూల్, ఎంఆర్‌పిస్ నాయకులు లక్ష్మన్న, సుధాకర్ పాల్గొన్నారు.

## బీజేపీలో పలువురు చేరిక



ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణం పాండురంగ స్ట్రీట్ కు చెందిన అన్నం శ్రీనివాసులు మరియు రూరల్ మండలం చిగిచెర్ల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు సాకే అదెప్ప గారు, తమ అనుచరులతో కలిసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. వీరికి పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ హరీశ్ బాబు మరియు రూరల్ మండల అధ్యక్షులు శ్రీ గొట్లూరు చంద్ర పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నిరంతర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని అనేక మౌలిక సదుపాయాల ప్రగతికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి పాలనలో రాష్ట్రానికి, ప్రజలకు మరింత అభివృద్ధి చేకూర్చేందుకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలీ, పార్టీ లోకి కొత్త సభ్యులు చేరికతో బీజేపీ మరింత బలోపేతం అవుతోందన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన అన్నం శ్రీనివాసులు, సాకే అదెప్ప మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని, పార్టీ ఇచ్చే బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు, మాజీ రూరల్ అధ్యక్షులు భక్తవత్సలా నాయుడు, శ్యాం రావు, శంకర్ చంద్ర, నారప్ప, పోతుకుంట రాజు, మైనార్టీ నాయకులు నబి రసూల్, ఆటో యూనియన్ మూర్తి, చిన్న లింగమయ్య, గంగాధర్, పాల్గొన్నారు.

### గిరిజన భూముల ఆక్రమణపై

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులకు ఫిర్యాదు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు గిరిజనుల భూముల ఆక్రమణ పై గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఫిర్యాదు చేశారు. ముదిగుబ్బ మండలం లోని అడవి బ్రాహ్మణపల్లి తండాకు చెందిన 50 నిరుపేద గిరిజన కుటుంబాలకు చెందిన భూములను స్థానిక ఎంపీపీ గొడ్డుమర్రి ఆది నారాయణ యాదవ్ అక్రమంగా అమాయక గిరిజనుల భూముల ను ఆక్రమించుకుని ఆదినారాయణ యాదవ్ కుటుంబ సభ్యుల పైన రికార్డుల్లో నమోదు చేసుకుని బ్యాంకుల నుంచి రుణంపొంది గిరిజనులకు అండగా ఆశ్రయ గా ఉన్న భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుని గిరిజనుల పొట్ట కొట్టారన్నారు. తక్షణమే గిరిజనులకు దక్కాల్సిన భూములు గిరిజనులకు అప్పజెప్పి అక్రమంగా ఆక్రమించుకున్న ఎంపిపి ఆది నారాయణ యాదవ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులకు కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో రవీందర్ నాయక్, నరేష్ నాయక్, బాబు నాయక్ ఉన్నారు.



## గుమ్మేపల్లిలో స్వచ్ఛ సంకల్ప కళాజాత కార్యక్రమం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామపంచాయతీ గుమ్మేపల్లి గ్రామంలో స్వచ్ఛ సంకల్ప కళాజాత కార్యక్రమం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ,డీపీఓ నాగరాజు నాయుడు ఆదేశాల మేరకు గుమ్మేపల్లి పంచాయితీ సర్పంచ్ దేగల లలితమ్మ, అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ కార్ నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పరిశుభ్రత పాటించాలని,తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా చేపట్టాలని తెలియజేశారు. ప్రతి ఇంటివద్ద మొక్కలు నాటాలని,ప్రతి ఇంటి దగ్గర పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. తాగునీరు వృధా చేయకూడదని,అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు కళాజాత ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి నాగరాజు,తెలుగుదేశం నాయకులు దేగల శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ నారాయణస్వామి, ఓబుళపతి,ఓబయ్య,లక్ష్మన్న,క్రిష్ణమూర్తి,శివయ్య, ఓబుళపతి,మల్లికార్జున,బాల్ రెడ్డి, పారిశుధ్య కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంత, రోజు వారి సొంత వేలం పాట



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మేజర్ పంచాయతీ కార్యాలయంలో గురువారం 11 గంటలకు వారపుసంత వేలం పాట పెట్టగా 18లక్షల 7వేలు రోజు వారి సంత వేలం పాట పెట్టగా 63000వేలు పంచాయతీ ఆదాయం లభించింది. ప్రతి గురువారం జరిగే వారపు సంతను అధికారులు వేలం వేశారు. సర్పంచ్ గంగాదేవి ఆధ్వర్యంలో ఈఓఆర్డీ లక్ష్మినరసమ్మ సమక్షంలో వేలం పాట సాగింది. వారపు సంతను 18 లక్షలకు కార్యదర్శి రామాంజినేయులు ధర నిర్ణంచగా సోమందేపల్లికి చెందిన కురుబ హరి 18 లక్షల 7వేల రూపాయలకు వారపు సంతను దక్కించుకున్నారు. రోజు వారి సంత రూ.63,500లు, అదే విధంగా సంత బస్టాండు తోపుడు బళ్ళు,లారీలు తదితర ను అధికారులు గురువారం వేలం వేశారు. సోమందేపల్లికి చెందిన గాండ్ల నరేంద్ర రూ.63,500 లకు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సూక్ష్మ పౌష్టికాహారం, అయోడిన్ లోపంపై శిక్షణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని డిడబ్ల్యూఎంఏ మీటింగ్ హాలులో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా 80 మంది అంగన్ వాడి టీచర్ల కు సూక్ష్మ పోష్టిక ఆహారం పైన అయోడిన్ లోపంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ దర్గయ్య ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు.ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఐసిడిఎస్ పిడి నాగమణి , రిసోర్స్ పర్సన్ డా.చంద్రశేఖర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ పిల్లలు సూక్ష్మ పోస్టికహారం బాగా తీసుకోవాలన్నారు.మంచి పోష్టిక ఆహారం వాడకం వలన మంచి ఆరోగ్యం, మంచి ఆలోచనలు వస్తాయని ప్రజలకు తెలియజేయాలన్నారు. శిక్షణలో బాగా అవగాహన పెంచుకొని గ్రామాల లో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అందరు సమతుల్య ఆహారం తినేలా అవగాహనా కల్పించాలని, తల్లి బిడ్డల ఆరోగ్యం, పోస్టిక ఆహారం వాడకం వలన ఎంతో ఉపయోగం ఉందని, పిల్లలు తెలివైన వారు పుడతారని తెలిపారు.రిసోర్స్ పర్సన్ డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఫుడ్ పిరమిడ్ ను అందరు పాటిస్తే ఎన్నో అనారోగ్య సమస్య లు నివారించు కోవచ్చని తెలిపారు.స్టుల పోస్టిక ఆహారం, సూక్ష్మ పోస్టిక ఆహరం గురించి వాటి ఆవశ్యకత గురించి తెలిపారు.ఈ కార్యక్రములో ఐ జి డి స్టాఫ్ సుదర్శన్ రెడ్డి, మహమ్మద్, పోతులయ్య, రహేన, రమణమ్మ పాల్గొన్నారు. శిక్షణకు అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు మండలాల నుండి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



# అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు : ఎస్పీ

**– ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన చర్యలు**



శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో గురువారం వాయిదా పడిన రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ స్థానాలకు శుక్రవారం ఎన్నికల జరుగనున్న నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ రత్న తెలిపారు. ఎన్నికల సమయంలో 30 యాక్ట్ అమలులో ఉంటుందని, 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. నిరంతరం సీసీ కెమెరాలు, డ్రోన్ల తో నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామని, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సమయస్ఫూర్తితో ఎన్నికల విధులు నిర్వర్తించాలని పోలీస్ సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, స్పెషల్ పార్టీ సిబ్బందితో పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని, ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు. జిల్లాలో ఎన్నికలకు సంబంధించి పోలీస్ కంట్రోల్ ఏర్పాటు చేసినట్లు కంట్రోల్ రూమ్ పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తుంటారని, ఎన్నికల జరిగే కేంద్రాల సమీపంలో 100 మీటర్ల వరకు ఆంక్షలు విధించా మన్నారు. గుంపులుగా ఉండరాదని, ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. ఇంచార్జి అధికారుల కు, స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు గానీ లేదా 112 కు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలియజేశారు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**– ముఖ్యఅతిధిగా డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి**





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రతి సంవత్సరం మాదిరిగానే సాయి ట్రస్ట్ వారు ఈ సంవత్సరం కూడా అరవింద నగర్ లోని మసీద్ నందు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా అనంతపురం నగర డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లుడుతూ హిందూ, ముస్లిం సఖ్యత , మత సామరస్యం కొరకు ఏర్పాటు చేస్తున్న సాయి ట్రస్ట్ ను అభినందిస్తూ పవిత్ర రంజాన్ మాసం నందు ఉపవాస దీక్షలో వున్నా ముస్లిం సోదరులకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని, బాబా స్ఫూర్తి తో కేవలం హిందువుల పండుగలే కాకుండా అన్ని మతాల పండుగలు నిర్వహించడం హర్శనియమని పేదవాని యొక్క ఆకలి విలువను తెలియచేయడం కొరకే ప్రతి మతం లోను ఉపవాస దీక్ష ఏర్పాటు చేసారని అన్నారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ షిరిడి సాయి బాబా జీవించి వున్న రోజుల్లో కూడా హిందూ ముస్లిం ఐక్యత కొరకు శ్రీరామ నవమి సందర్భంగా లో జెండా పండుగ, చందనోత్సవం ఏర్పాటు చేయడమే కాకుండా థానే స్వయంగా వివిధ పదార్థాలను వండి భక్తులకు వడ్డించేవారని భిక్షాటన ద్వార మన కర్మలను తొలగించే వారని అదేవిధంగా మహమ్మద్ ప్రవక్త భోదనలను ఆచరించడంలో ముస్లింలకు ఎంతో ఉపయుక్తం. నెల రోజుల పాటు కటోర ఉపవాస దీక్షలో పవిత్ర ఖులాన్ ను పటిస్తూ వున్న ముస్లియలకు ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సిబ్బంది నారాయణ నాయక్,రాఘవేంద్ర, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్లకు రుణాలు మంజూరు చేయండి

**– ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పేదరికంతో నలిగిపోతున్న ఎస్సీ,ఎస్టీలను ఆదుకోవడానికి ఆయా కార్పొరేషన్లకు రుణాలు వెంటనే మంజూరు చేయాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.గురువారం నగరంలోని దామోదర సంజీవయ్యభవన్ లో ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ లకు నిధులు వెంటనే విడుదల చేయాలని విలేకరుల సమావేశం నిర్వహించారు.సాకే హరి మాట్లాడుతూ..గత వైకాపా పాలనలో ఎస్సీ,ఎస్టీ పథకాలను రద్దుచేసి తీవ్ర అన్యాయం చేయడంతో ఎంతో నష్టపోవాల్సి వచ్చిందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వమైన ఎస్సీఎస్టీ కార్పొరేషన్లకు కేటాయించిన బడ్జెట్ వెంటనే విడుదల చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాలన్నారు. రద్దు చేసిన సంక్షేమ పథకాలను తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు.ఎన్ ఎస్ ఎఫ్డిసీ.ఎన్ ఎస్ టిఎఫ్ డీసి ద్వారా అందించే రుణాలను మంజూరు చేసి యువతకు ఉపాధి మార్గాలు చూపాలన్నారు.అలాగే భూమి కొనుగోలు పథకం ద్వారా భూమిలేని ప్రతి దళిత గిరిజన కుటుంబాలకు 3 ఎకరాల చొప్పున భూమిని పంపిణీ చేయాలన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా లబ్ది దారులకు కార్పొరేషన్లు నేరుగా రుణాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు.అలాగే అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో నూతనంగా మరిన్ని ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ల సముదాయ భవన్లు నిర్మించి ఉపాధి కల్పించాలని కోరారు.ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ల రుణాలు,సంక్షేమ పథకాలు సాధించుకోవడానికి దళిత గిరిజనులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. సమావేశంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి. సమతా సైనికుల జిల్లా అధ్యక్షులు సుగుమంచి శ్రీనివాసులు. ఏరుకుల ప్రజా హక్కుల పోరాట సంక్షేమ సంఘం కావేటి ఉమామహేశ్వరి. జేఏసీ నాయకులు రామకృష్ణ.వెంకటేశు. రాకెట్ల సూర్యనారాయణ. రామ్మోహన్. బాబు. నరసింహులు పాల్గొన్నారు.



## ఆదరణ సేవా హోమ్‌లో వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ఆజాద్ నగర్ లో ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ సౌజన్యంతో నడపబడుతున్న ఆదరణ సేవా హోమ్ లో ఉన్న వృద్ధులు, నిరాశ్రయులైన మహిళలు, పేద విద్యార్థినులకు నూతన సంవత్సరం ఉగాది కానుకగా దాతలు గురువారం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. దాతలు పామిడి మండలంకు చెందిన పి.సత్యనారాయణ శెట్టి కుమారుడు పి.ఎస్. కృష్ణకుమార్, కోడలు అనుపమ, మనవడు పి.సందీప్ కుమార్, సతీ మణి ధర్మపత్ని నాగజ్యోతి ముని మనవడు చిరంజీవి పి.స్కంద కుటుంబ సభ్యులు, అనంత పురం నగరం మూడవ రోడ్డు శ్రీనివాసరావు రావు, ధర్మపత్ని సరళ, కుమార్తె శ్రీలత, అల్లుడు శ్రీనాథ, కుమారుడు శ్రీనాథ్, కోడలు దీపిక, మనవడు శ్రేయస్ మనవరాలు శ్రేష్ఠ కుటుంబ సభ్యులు నూతన వస్త్రాలు అందజేసిన దాతలని సేవా ట్రస్ట్ సభ్యులు తెలిపారు. నూతన వస్త్రాల అందించిన దాతలకు ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లాల్ బాషా, ఉపాధ్యక్షురాలు ముంతాజ్, సెక్రటరీ ఫక్రుద్దీన్ హోమ్ లోని వృద్ధులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## కదిరి ఎంఈఓపై శాఖపరమైన చర్యలకు యుటిఎఫ్ డిమాండ్

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ప్రస్తుతం జరుగుతున్న పదవ తరగతి పరీక్షలలో ఇన్విజి లేషన్ నియామకంలో నిబంధనలను పాటిం చని కదిరి మండల విద్యాశాఖ అధికారిపై తక్షణం శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడ రేషన్ సత్య సాయి జిల్లా కోశాధికారి డి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు తహీర్ వలీ, సుబ్బారెడ్డి, కదిరి జోన్ యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మండల విద్యాశాఖ అధికారి వాస్తవాన్ని పక్కదారి పట్టించేందుకు కొంత మంది ఉపాధ్యా యులను ప్రేరేపించడం దురదృష్టం కరమ న్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని జిల్లా శాఖ పక్షాన జిల్లా విద్యా శాఖ అధికారికి పిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు. కాబట్టి జిల్లా విదశాఖధికారి తక్షణమే తగు శాఖప రమైన చర్యలు తీసు కొనట్లయితే భవిష్య త్తులో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి దానికి వెనుకాడ మని పేర్కొన్నారు. అవస రమైతే ఉద్యమానికి కూడా సిద్ధమవు తామని యుటిఎఫ్ తెలిపారు.

## వైయస్సార్సీపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా రాజగోపాల్ ఎన్నిక



గార్లదిన్నె మేజర్ న్యూస్ : నా పైన నమ్మకముంచి నాకు వైఎస్ఆర్సీపీ యస్ సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి కి ,యస్ సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ బాబుకి ,మిథున్ రెడ్డి కి ,జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి కి ,సాకే శైలజానాథ్ కి జిల్లాలో నాకు పదవి రావడానికి సహకరించడానికి ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు.నాకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను.మరొక్క సారి వైఎస్ జగన్మోహన్రెడ్డి గారిని ముఖ్యమంత్రి మీ చేసుకోవడానికి నా వంతు కృషి చేస్తాను అని చములూరు రాజగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు





## ఉత్తమ సేవలకు ప్రత్యేక బహుమానం

### రోగుల సంక్షేమానికి వారే పెద్దపీట

### వైద్యుల స్థాయి నుంచి ఆసుపత్రికి వచ్చే రోగుల సంక్షేమానికి బాట వేసిన వారికి బహుమానం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏకైక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఇందులో ప్రతిరోజు 6000 పైచిలుకు రోగులు తమ వివిధ రోగాల బారిన పడి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకుంటారు. వారు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరినప్పటి నుంచి వైద్యం నయం అయ్యేదాకా వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారికి వైద్యం అందించ డంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకున్న వారిని గుర్తించాలని వారి సేవలకు తగిన ప్రతిఫలం అందించాలనే ఉద్దేశంతో కొత్త కార్యక్రమానికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పెద్దలు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం వైద్యులలో ఒకరిని, నర్సింగ్ స్టాఫ్ లో ఒకరిని, సిబ్బందిలో ఒకరిని, అదేవిధంగా సెక్యూరిటీ సిబ్బంది ఒకరిని అత్యుత్తమ సేవలు అందించిన వారికి ప్రతిఫలంగా వారికి సన్మానం చేయాలని ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, ఆర్ ఎం ఓ డాక్టర్ రామకృష్ణ, నర్సింగ్ సూపరింటడెంట్ నాగమణి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఉత్తమ సేవలో అందించిన వారి సేవలను గుర్తించేందుకు కమిటీగా ఏర్పడ్డారు. వారు ప్రత్యేకంగా వారి సేవలను గుర్తించేందుకు వారిని పర్యవేక్షించి వారు చేసిన సేవలతో గుర్తింపు అందించడానికి వారికి జ్ఞాపికలను అందజేశారు.

**వైద్య విభాగంలో ఆత్మారాం :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్థో విభాగం అధిపతిగా గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేక సేవలను అందిస్తున్నారు. ఆయన అటు శస్త్ర చికిత్సలు అందించడం, ఓపి విభాగంలో వైద్య సేవలను అందించడం వంటి ప్రతి కార్యక్రమంలోనూ ఆయన చురుకుగా పాల్గొని సేవలను అందిస్తున్నారు. ఒకపక్క వైద్య సేవలను అందించడమే కాకుండా మరో పక్క అత్యుత్తమ విద్యాబుద్ధులను విద్యార్థులకు అందించడంలో తనకంటూ ప్రత్యేక స్థాయిని చేరుకున్నారు. ఇటీవల పీజీ పూర్తి చేసిన వైద్య విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడమే కాకుండా వారు జాతీయస్థాయిలో రాణించేందుకు వారిని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.

**నర్సింగ్ విభాగంలో రాజేశ్వరి :** నర్సింగ్ విభాగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా రాజేశ్వరి అనే స్టాఫ్ నర్స్ ను గుర్తించారు. ఆమె వైద్య సేవలను అందించడంలో తనకంటూ ప్రత్యేక స్థాయిని చేరుకుంది.. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ఆమెకు జ్ఞాపీక ను అందజేశారు.

**ఎంఎన్ఓ విభాగంలో రాజశేఖర్ రెడ్డి :** వైద్యులు వైద్య విభాగానికి సంబంధించిన వారే కాకుండా రోగులకు నిత్యం వైద్య సేవలను అందుబాటులకు తేవడంలో సిబ్బంది పాత్ర కూడా చాలా కీలకం ఇందులో భాగంగానే ఎంఎన్ఓ గా విధులు నిర్వహించే రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక గుర్తింపును సాధించారు. ఇందుకోసం ఆయన నిత్యం సేవలను చేరువ చేస్తూ అందరికీ ఎంతో చేదోడుగా ఉంటున్నాడు.

**సెక్యూరిటీలో శోభారాణి :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మరో ప్రత్యేకమైన విభాగం సెక్యూరిటీ విభాగం. నిత్యం పర్యవేక్షిస్తూ రోగుల బాగోగులనే కాకుండా ఆసుపత్రి సెక్యూరిటీలో ప్రత్యేకత చాటుకున్నారు. వారు చేసిన సేవలు రోగులకు వారు చేసే సహకారాలు ఎన్నటికి గుర్తించదగినవి.





## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై విచారణ జరపాలి..



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:-పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ పరిధి ఎనుములపల్లిలోని ఎబినేజర్ చర్చిలో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అత్యవసర మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి అందరి అనుమానాలను నివృత్తి చేయాలని అసోసియేషన్ సభ్యులు కోరుతున్నామన్నారు. క్రైస్తవులు కూడా భారతదేశంలో జీవిస్తున్నారని,కాబట్టి వారికి న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రవీణ్ పగడాల తన జీవితం మొత్తం క్రైస్తవుల కోసం సేవ చేయడానికి అంకితం చేశారని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.జోసెఫ్, సెక్రటరీ టీ. జోసెఫ్, ట్రెజరర్ సురేష్ డేవిడ్, జిల్లా అసోసియేషన్ సభ్యులు విశ్వా, దానియేలు, సొలోమోను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయిబాబా జయంతిని జాతీయ సెలవుగా ప్రకటించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి రోజును జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని ఉమ్మడి అనంతపురం జిల్లా బట్రాజుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అక్కిరాజు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు, ట్రెజరర్ అక్కిరాజు మారుతి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అబ్బరాజు వెంకటనారాయణ కోరారు. గురువారం వారు నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ ఈనెల 25,26 తేదీలలో విజయవాడ నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సూచించడం ముఖ్యమంత్రి కి వారు కృతజ్ఞతలు తెలిపారు. భగవాన్ సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలకు విశేషంగా కృషి చేస్తున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి కూడా వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బట్రాజుల సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు అక్కిరాజు సుధాకర్ రాజు, ప్రధాన కార్యదర్శి రత్నాకరం, బట్టు మనోహర్ కుమార్, జిల్లా జాయింట్ సెక్రెటరీ అక్కిరాజు గోవిందరాజు పాల్గొన్నారు.

